బుధవారం
16- 04- 2025
విజయనగరం : ప్రచురణ
సంపుటి : 16 సంచిక : 85
పేజిలు : 04, వెల రూ. 2రూ/
ఎడిటర్ : మజ్జి శివ కుమార్..

Published by :
Vizianagaram, Visakhapatnam, Srikakulam, Parvathipuram manyam, Anakapalli, Kurnool, Alluri, Guntur, Vijayawada, East & West Godavari,Tirupathi, Hyderabad


www.prajaswamyamtelugudaily.com
స్థాపితం : 2008
RNI No. APTEL/2008/24928
Postal Registration No. : VZM/22/2020-2022
Period of Renewal. : 01-01-2023 to 31-12-2025

# ప్రజాస్వామ్యం

తెలుగు దినపత్రిక

PRAJASWAMYAM TELUGU DAILY (ANDHRA & TELANGANA)

న్యూస్ పేపర్స్ యాజమాన్యానికి శుభవార్త



అతి తక్కువ ధరలకే బ్లాక్ అండ్ వైట్, మల్టీకలర్ దినపత్రికలు, వార పత్రికలు, పక్ష పత్రికలు మరియు మాస పత్రికలు ప్రింటింగ్ చేయబడును

ట్రాన్స్‌పోర్ట్ సదుపాయం కలదు

ఇట్లు
ప్రజాస్వామ్యం తెలుగు దినపత్రిక ప్రింటింగ్ యూనిట్
Cell : 93470 64455

## మరో 30 నుంచి 40 వేల ఎకరాలు కావాలి – త్వరలోనే నిర్ణయం నారాయణ




2

- రాజధాని అమరావతిలో మంత్రి నారాయణ పర్యటన
- రాజధాని నిర్మాణానికి అవసరమైన గ్రావెల్, మట్టి పరిశీలన
- రాజధాని అమరావతిలో అంతర్జాతీయ విమానాశ్రయం, స్పోర్ట్స్ సిటీ నిర్మాణం

## కుల, మత ప్రాంతాలను జగన్ రెచ్చగొడుతున్నారు
# సీఎం చంద్రబాబు ఆగ్రహం

- మంత్రివర్గ సమావేశం అనంతరం వివిధ అంశాలపై చర్చ
- ఎస్సీ గోశాల, పాస్టర్ ప్రవీణ్, వక్ఫ్ బిల్లుపై మతాలను రెచ్చగొడుతున్నారని సీఎం చంద్రబాబు మండిపాటు
- కుల, మత ప్రాంతాలను జగన్ రెచ్చకొడుతున్నాడని సీఎం మండిపడ్డారు.
- ప్రజలకు ఏది మంచో అదే నిర్ణయాన్ని మనం తీసుకుంటున్నామని వెల్లడించారు.



వివరాలు 2లో..

అమరావతి : సచివాలయంలో మంత్రివర్గ సమావేశం అనంతరం సీఎం చంద్రబాబు మంత్రులతో తాజా రాజకీయ పరిణామాలు, వివిధ అంశాలపై చర్చించారు. కుల, మత ప్రాంతాలను జగన్ రెచ్చకొడుతున్నాడని సీఎం మండిపడ్డారు. తిరుపతి గోశాల అంశం, పాస్టర్ ప్రవీణ్ మరణం, వక్ఫ్ బోర్డు బిల్లు అంశాలతో 3 మతాలను రెచ్చకొడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ వైఖరి ఎలా ఉందో కళ్లముందు కనిపిస్తోందన్న సీఎం ఆ కుట్రలను సమర్థంగా తిప్పికొడుతూనే ప్రజల్ని చైతన్య పరచాలని మంత్రులకు చెప్పారు. అధికారుల అవినీతిపై తరచూ చర్చ జరుగుతుండటం సీఎం చంద్రబాబు కేబినెట్‌లో ప్రస్తావించారు. రాజకీయంగా అంతా బాగానే ఉన్నా అధికారుల స్థాయిలో ఈ తరహా చర్చలు సరికాదని స్పష్టం చేశారు. ఏ శాఖ పరిధిలోని మంత్రులు ఆ శాఖ అంశాలపై పూర్తి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యూరోక్రసీలో అవినీతిపై ఈ మధ్య ఎక్కువగా చర్చకు వచ్చిన విషయాన్ని ప్రస్తావించారు. ఎస్సీ వర్గీకరణపై ఆర్డినెన్స్ తీసుకురావాలని మంత్రివర్గం నిర్ణయించింది.

## గతంలో టీటీడీ చైర్మన్ గా చేసిన వ్యక్తి ఇలా మాట్లాడడమేంటి?:
# హోంమంత్రి అనిత

- తిరుమలపై కొందరు అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారన్న అనిత
- మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం
- లా అండ్ ఆర్డర్ విషయంలో ఎక్కడా రాజీపడబోమని స్పష్టీకరణ
- ప్రజల మధ్య మత విద్వేషాలను రెచ్చగొట్టే దురుద్దేశంతో సాగుతున్న దుష్ప్రచారాలను సమర్థవంతంగా తిప్పికొడతామని ఆమె హెచ్చరించారు.



2

రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయని, అటువంటి వారి పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. ప్రజల మధ్య మత విద్వేషాలను రెచ్చగొట్టే దురుద్దేశంతో సాగుతున్న దుష్ప్రచారాలను సమర్థవంతంగా తిప్పికొడతామని ఆమె హెచ్చరించారు. మంగళవారం నాడు ఆమె మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. కొందరు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా మత ఘర్షణలు సృష్టించి, లా అండ్ ఆర్డర్ సమస్యలు తీసుకురావాలని ప్రయత్నిస్తున్నారని

## అమరావతి పునర్నిర్మాణ పనులు - మే 2న రాష్ట్రానికి మోదీ



2

- మే 2న అమరావతిలో ప్రధాని నరేంద్రమోదీ పర్యటన
- అమరావతి పునర్నిర్మాణ పనుల్లో భాగంగా మోదీ పర్యటన ఉంటుందన్న సీఎం
- 3 ఏళ్లలో శాశ్వత సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టు, రహదారులు పూర్తి చేయాలన్న సీఎం వెల్లడించారు.

## ప్రభుత్వాన్ని పడగొట్టాలని కొందరు కోరుతున్నారన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే....
# స్పందించిన మంత్రి పొంగులేటి

- బీఆర్ఎస్ నేతలు అధికార దాహంతో మాట్లాడుతున్నారన్న మంత్రి
- ప్రభుత్వం ఏర్పడిన వారం నుంచే కూల్చేస్తామని మాట్లాడుతున్నారని విమర్శ
- ఇందిరమ్మ ప్రభుత్వాన్ని కూల్చుతామంటూ పగటి కలలు కంటున్నారని విమర్శ



2

ప్రభుత్వాన్ని పడగొట్టాలని కొందరు కోరుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, అధికార దాహంతో తమ ప్రభుత్వం ఏర్పడిన వారం నుంచే కూల్చివేస్తామని మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు సూచన మేరకే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆ వ్యాఖ్యలు చేశారని అన్నారు. కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కి తీసుకోవడాన్ని బీఆర్ఎస్ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు. ఇందిరమ్మ ప్రభుత్వాన్ని కూల్చుతామంటూ బీఆర్ఎస్ నేతలు పగటి కలలు కంటున్నారని అన్నారు. కొత్త ప్రభాకర్ రెడ్డి కేసీఆర్ ఆత్మ అని పొంగులేటి అన్నారు. తమ ప్రభుత్వంపై మొదటి నుంచి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.

## తమిళనాడు 'స్వయంప్రతిపత్తి' కోసం కీలక కమిటీ
# స్టాలిన్ ప్రభుత్వం నిర్ణయం

- తమిళనాడు స్వయంప్రతిపత్తిపై సూచనలకు కమిటీ
- గవర్నర్‌తో విభేదాల వేళ తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం
- రాష్ట్ర హక్కులను కేంద్రం క్రమంగా లాక్కుంటోందని ఆరోపించారు.



గవర్నర్ ఆర్ఎన్ రవితో విభేదాలు కొనసాగుతున్న నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తమిళనాడు స్వయంప్రతిపత్తి కోసం చర్యలను సిఫార్సు చేయడానికి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి కురియన్ జోసెఫ్ నేతృత్వంలో ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు సీఎం స్టాలిన్ అసెంబ్లీలో ప్రకటన చేశారు. రాష్ట్ర హక్కులను కేంద్రం క్రమంగా లాక్కుంటోందని ఆరోపించారు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి కురియన్ జోసెఫ్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీ రాష్ట్ర స్వయంప్రతిపత్తిని నిర్ధారిస్తుంది. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంబంధాన్ని వివరంగా పరిశీలిస్తుంది. జనవరి 2026లో తన మధ్యంతర నివేదికను సమర్పిస్తుంది. ఈ కమిటీలో మాజీ ఐఏఎస్ అధికారి అశోక్ వర్ధన్ శెట్టి, రాష్ట్ర ప్రణాళికా సంఘం మాజీ ఉపాధ్యక్షుడు ఎం. నాగనాథన్ సభ్యులుగా ఉంటారు. సిఫార్సులతో కూడిన తుది నివేదికను ఈ కమిటీ రెండేళ్లలో సమర్పించనున్నట్లు స్టాలిన్ తెలిపారు.

### 'నీట్ పరీక్షను వ్యతిరేకిస్తుంటాం'

రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల

## వీకెండ్ రాజకీయాలు చేయొద్దు..
# కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు క్లాస్ పీకిన సీఎం రేవంత్ రెడ్డి

- ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు క్లాస్ పీకారు.
- మంత్రి పదవులను అధిష్ఠానం చూసుకుంటుందని తెలిపారు.
- పార్టీ గీత దాటితే ఊరుకునేది లేదని ఎమ్మెల్యేలను హెచ్చరించారు.
- ఒక్కొక్కరుగా కాంగ్రెస్ ఎమ్మెల్యే బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేస్తుండటంపై సీఎం రేవంత్ రెడ్డి అసహనం వ్యక్తం



2లో

హైదరాబాద్ : రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ నేపథ్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చేస్తున్న వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. తనకు మంత్రి పదవి రాకుండా జానా రెడ్డి అడ్డుకుంటున్నారని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రచ్చ చేస్తే.. పదేళ్లు పార్టీని కాపాడుకున్న మమ్మల్ని కాదని.. వేరే పార్టీలు తిరిగొచ్చిన వారికి పదవులు ఇస్తారా అని ప్రేమ్‌సాగర్ రావు పరోక్షంగా ప్రభుత్వానికే వార్నింగ్ ఇచ్చారు. ఇలా ఒక్కొక్కరుగా కాంగ్రెస్ ఎమ్మెల్యే బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేస్తుండటంపై సీఎం రేవంత్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు క్లాస్ పీకారు. మంత్రి పదవులను అధిష్ఠానం చూసుకుంటుందని తెలిపారు. హైదరాబాద్ శివారు శంషాబాద్ నోవాటెల్‌లో కాంగ్రెస్ శాసనసభా పక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ గీత దాటితే ఊరుకునేది లేదని ఎమ్మెల్యేలను హెచ్చరించారు. పార్టీకి ఇబ్బంది కలిగిస్తే నేతలే ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే లాభం కంటే నష్టమే ఎక్కువ అని చెప్పారు. మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానం నిర్ణయమే ఫైనల్ అని స్పష్టం చేశారు. మంత్రివర్గ విస్తరణపై

## కేసీఆర్ మంచివారు... నేను రౌడీ టైప్: ఎమ్మెల్సీ కవిత



2

- కామారెడ్డి జిల్లా బాన్సువాడ బీఆర్ఎస్ సన్నాహక సమావేశంలో ఎమ్మెల్సీ కవిత
- బీఆర్ఎస్ కార్యకర్తలను బెదిరిస్తున్నారని కొందరిపై ఆరోపణలు.. తీవ్ర హెచ్చరిక
- బెదిరింపులకు పాల్పడితే 'పింక్ బుక్'లో పేర్లు నమోదు చేస్తామని వార్నింగ్
- అధికారులు, నాయకులు ఎవరైనా వదిలిపెట్టేది లేదని స్పష్టీకరణ

## రేవంత్ సర్కార్‌పై
# కేంద్ర మంత్రి షాకింగ్ కామెంట్స్

- రేవంత్ ప్రభుత్వంపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు.
- హైదరాబాద్ అభివృద్ధి కిషన్‌రెడ్డికి ఇష్టం లేదనే మాటలు చిల్లర మాటలు అని ధ్వజమెత్తారు.
- ఎవరైనా అభివృద్ధి జరగకూడదని అనుకుంటారా అని ప్రశ్నించారు.
- హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో తాము గెలుస్తామనే నమ్మకం ఉందని కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.



2లో

హైదరాబాద్: తెలంగాణలో భూముల అమ్మకాల ద్వారా పరిపాలన చేయాలని చూస్తున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మద్యం, భూములు అమ్మడం ద్వారా నిధులు రాబట్టి పరిపాలన చేయాలని రేవంత్ ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. ఇంట్లో ఉన్న చెట్టు కొట్టాలన్న జీహెచ్ఎంసీలో పర్మిషన్ తీసుకోవాలని.. అలాంటి హెచ్‌సీయూలో చెట్లను ఎలా కొట్టారని ప్రశ్నించారు. రేవంత్ ప్రభుత్వం కన్జర్వేషన్ యాక్ట్‌ను ఉల్లంగించిందని అన్నారు. బీజేపీ ప్రభుత్వం ఏ రాష్ట్రంలోనూ భూములు అమ్మలేదని స్పష్టం చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు ఎన్నిక త్వరలో ఉంటుందని.. ఈ విషయంలో మీడియాకు ఎక్కువ ఆత్రుత ఉందన్నారు. తమకు , తమ పార్టీ కార్యక్రమాలు అన్ని సమగ్రంగానే జరుగుతున్నాయని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.

### సౌత్‌లో బలపడుతాం..

ఏఐడీఎంకేతో గతంలో బీజేపీకి పొత్తు ఉండేదని.. ఇప్పుడు దాని పునరుద్ధరణ జరిగిందని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. అన్నామలైకి జాతీయ స్థాయిలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ అవకాశం ఇస్తారని అన్నారు. నియోజకవర్గ పునర్విభజనపై

ప్రజాస్వామ్యం
తెలుగు దినపత్రిక
PRAJASWAMYAM TELUGU DAILY



## కుల, మత ప్రాంతాలను జగన్ రెచ్చగొడుతున్నారు
# సీఎం చంద్రబాబు ఆగ్రహం

మొదటి పేజి తరువాయి

మత్స్యకార భరోసా అమలుకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఎలాంటి గందరగోళం ఉండకూడదు: మనం తీసుకునే రాజకీయ నిర్ణయాల్లో ఎలాంటి గందరగోళం ఉండకూడదని మంత్రులకు సీఎం చంద్రబాబు సూచించారు. ప్రజలకు ఏది మంచో అదే నిర్ణయాన్ని మనం తీసుకుంటున్నామని వెల్లడించారు. వైఎస్సార్సీపీ వక్ఫ్ బోర్డ్ బిల్లు అంశంలో 3 రకాలుగా వ్యవహరించిందని తెలిపారు. పార్లమెంట్?లో ఒకలా, రాజ్యసభలో మరోలా, కోర్టులో మరోలా వ్యవహరించిందని ధ్వజమెత్తారు. వైఎస్సార్సీపీ నేతల రాజకీయ కుట్రలను ప్రజాక్షేత్రంలో ఎండకడుతూనే, మనం తీసుకున్న నిర్ణయాల్లో ఎలాంటి గందరగోళం లేకుండా చూసుకోవాలని మంత్రులకు స్పష్టం చేశారు. ఏపీని తొలిస్థానంలో నిలపడమే లక్ష్యం: అభివృద్ధిలో రాష్ట్రాన్ని దేశంలోనే తొలిస్థానంలో నిలపడమే లక్ష్యమన్న సీఎం చంద్రబాబు తాను ముఖ్యమంత్రిగా ప్రయాణం మొదలుపెట్టిన రోజులను గుర్తు చేసుకున్నారు. అప్పట్లో బెంగళూరు తొలిస్థానంలో ఉండగా హైదరబాద్‌ను రెండో స్థానానికి తీసుకొచ్చామని అన్నారు. అప్పట్లో తాము తీసుకున్న నిర్ణయాలు, అభివృద్ధి కార్యక్రమాల కారణంగానే నేడు హైదరాబాద్ అన్ని రంగాల్లో ముందుందని అన్నారు. వృద్ధి రేటులో ఇప్పుడు ఏపీ రెండోస్థానంలో ఉందని దీన్ని తొలిస్థానానికి తీసుకెళ్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## అమరావతి పునర్నిర్మాణ పనులు
# - మే 2న రాష్ట్రానికి మోదీ

మొదటి పేజి తరువాయి

ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ మే 2న అమరావతిలో పర్యటించనున్నారని మంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల్లో భాగంగా మోదీ పర్యటన మే 2వ తేదీన ఉంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. 3 ఏళ్లలో శాశ్వత సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టు, రహదారులు పూర్తి చేయాలన్న సీఎం వెల్లడించారు. ఇన్?ఛార్జ్ మంత్రుల పర్యటనల్లో 3 పార్టీల నేతల భాగస్వామ్యం ఉండాలని సూచించారు. రెవెన్యూ సంబంధిత అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. రెవెన్యూ సమస్యల్లో పోలీసుల జోక్యం అంశాలను పరిష్కరించాలని తేల్చి చెప్పారు. సూర్యఘర్ పథకం అమలు మరింత వేగం పెంచాలని దిశానిర్దేశం చేశారు.

## వీకెండ్ రాజకీయాలు చేయొద్దు..
## కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు క్లాస్ పీకిన సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి

ఎవరేం మాట్లాడినా ఉపయోగం లేదని అన్నారు. మీరు మాట్లాడేదంతా రికార్డవుతుందని హెచ్చరించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎవరూ సోషల్‌మీడియా వాడటం లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వంపై నెగిటివ్ ప్రచారం చేస్తుంటే.. ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. పలువురు ఎమ్మెల్యేలు హైదరాబాద్‌కే పరిమితమవుతున్నారని అన్నారు. వీకెండ్ రాజకీయాలు చేయొద్దని సూచించారు.

## కేసీఆర్ మంచివారు...
# నేను రౌడీ టైప్: ఎమ్మెల్సీ కవిత

మొదటి పేజి తరువాయి

బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను ఎవరైనా బెదిరింపులకు గురి చేస్తే సహించేది లేదని, వారి పేర్లను 'పింక్ బుక్'లో రాసి పెడతామని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర స్వరంతో హెచ్చరించారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సన్నాహక సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొందరు కాంగ్రెస్ నేతల తీరుపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ 24వ వార్షికోత్సవ వేడుకల సన్నాహాల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో కవిత మాట్లాడుతూ, బీఆర్ఎస్ కార్యకర్తలకు కొందరు ఫోన్లు చేసి బెదిరిస్తున్నారనే సమాచారం తనకు అందిందని తెలిపారు. "ఎవరెవరు బెదిరిస్తున్నారో వాళ్ల పేర్లు బరాబర్ పింక్ బుక్‌లో రాస్తాం. విడిచి పెట్టేదైతే లేదు. కార్యకర్తలు ఏమీ ఆలోచించవద్దు, ధైర్యంగా ఉండండి" అని ఆమె భరోసా ఇచ్చారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రస్తావన తెస్తూ, "కేసీఆర్ సార్ మంచోడు కావచ్చు. నేను కొంచెం రౌడీ టైప్. ఎట్టి పరిస్థితుల్లో విడిచిపెట్టేది లేదు" అని కవిత వ్యాఖ్యానించారు. కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేసిన వారిని, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిప్పిన వారిని తాను క్షమించే ప్రసక్తే లేదని ఆమె స్పష్టం చేశారు. బెదిరింపులకు పాల్పడేది నాయకులైనా, అధికారులైనా ఎవరినీ వదిలిపెట్టబోమని ఆమె తేల్చిచెప్పారు. తాము అధికారంలో ఉన్నప్పుడు ఎన్నడూ అరాచకాలకు పాల్పడలేదని, కేవలం అభివృద్ధి, సంక్షేమంపైనే దృష్టి సారించామని కవిత గుర్తు చేశారు. ఇప్పుడు కొందరు పార్టీ మారినంత మాత్రాన బీఆర్ఎస్ కార్యకర్తలను భయపెట్టాలని చూడటం సరికాదన్నారు. "మీ తాట తీస్తాం అంటే భయపడేటోళ్లు ఇక్కడ ఎవరూ లేరు. మీ తాత, ముత్తాత, జేజమ్మ దిగివచ్చినా కూడా భయపడేది లేదు" అంటూ ఆమె కార్యకర్తల్లో స్థైర్యం నింపే ప్రయత్నం చేశారు.

## తమిళనాడు 'స్వయంప్రతిపత్తి' కోసం కీలక కమిటీ
# - స్టాలిన్ ప్రభుత్వం నిర్ణయం

మొదటి పేజి తరువాయి

మధ్య సంబంధాలను బలోపేతం చేయడానికి ఈ కమిటీ పరిశోధన చేసి సిఫార్సులు చేస్తుందని స్టాలిన్ పేర్కొన్నారు. అలాగే నీట్ పరీక్ష, త్రిభాషా విధానంపై కేంద్రం అనుసరిస్తున్న తీరుపై విమర్శలు గుప్పించారు. నీట్ కారణంగా చాలా మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని ఆరోపించారు. నీట్ పరీక్షను నిరంతరం వ్యతిరేకిస్తూనే ఉంటామని తెలిపారు.

### త్రిభాషా విధానంపై విమర్శలు

త్రిభాషా విధానం పేరుతో కేంద్ర ప్రభుత్వం తమపై హిందీని బలవంతంగా రుద్దడానికి ప్రయత్నిస్తోందని స్టాలిన్ ఆరోపించారు. తమిళనాడు సర్కార్ జాతీయ విద్యా విధానాన్ని తిరస్కరించినందున, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి రావాల్సిన రూ. 2500 కోట్లు నిధులను ఆపేసిందని విమర్శించారు. విద్యను ఉమ్మడి జాబితాకు మార్చడానికి అనుమతించే 42వ రాజ్యాంగ సవరణను రద్దు చేయాలని కోరారు. రాష్ట్ర జాబితాలో విద్య ఉండాలని డిమాండ్ చేశారు.

### గవర్నర్ వర్సెస్ తమిళనాడు సర్కార్

బిల్లుల ఆమోదంపై గవర్నర్, తమిళనాడు ప్రభుత్వం మధ్య విభేదాలు ఏర్పడ్డాయి. ఇటీవల సుప్రీంకోర్టు తీర్పుతో స్టాలిన్ సర్కార్?కు ఉపశమనం లభించింది. పెండింగులో పెట్టిన పది బిల్లులు గవర్నర్ ఆమోదం పొందినట్టే భావించాలని న్యాయస్థానం స్పష్టం చేసిన నేపథ్యంలో వాటికి చట్టబద్ధమైన హోదా కల్పిస్తూ ప్రభుత్వం గెజిట్ రిలీజ్ చేసింది. ఈ పరిణామాల వేళ రాష్ట్ర స్వయంప్రతిపత్తిపై సూచనలకు కమిటీని ఏర్పాటు చేస్తూ స్టాలిన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

## ప్రభుత్వాన్ని పడగొట్టాలని కొందరు కోరుతున్నారన్న
## బీఆర్ఎస్ ఎమ్మెల్యే.... స్పందించిన మంత్రి పొంగులేటి

మొదటి పేజి తరువాయి

వెంటనే ముఖ్యమంత్రి అయిపోవాలని తండ్రీ కొడుకులు చూస్తున్నారని కేసీఆర్, కేటీఆర్‌లను ఉద్దేశించి అన్నారు.

### పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు



పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించామని మంత్రి వెల్లడించారు. అర్హులైన అందరికీ సన్న బియ్యం అందిస్తున్నామని చెప్పారు. ఎస్సీ వర్గీకరణపై ఇప్పటికే జీవోను విడుదల చేశామని అన్నారు. భూభారతి వచ్చాక కొత్త ప్రభాకర్ రెడ్డి గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయని ఎద్దేవా చేశారు. అందుకే ఆయన భయాందోళనకు గురవుతున్నారని అన్నారు.

# మరో 30 నుంచి 40 వేల ఎకరాలు కావాలి - త్వరలోనే నిర్ణయం నారాయణ

మొదటి పేజి తరువాయి

అమరావతి : ఈ నెలాఖరు నాటికి దాదాపు 15 వేల మంది కూలీలు అమరావతి నిర్మాణ పనుల్లో నిమగ్నమై ఉంటారని మంత్రి నారాయణ చెప్పారు. రాజధాని ప్రాంతంలో రహదారుల నిర్మాణానికి అవసరమైన గ్రావెల్ లభ్యతపై అనంతవరం వద్ద ఉన్న కంకర క్వారీలను ఆయన పరిశీలించారు. రాజధాని అమరావతిలో అంతర్జాతీయ విమానాశ్రయం, స్పోర్ట్స్ సిటీ నిర్మాణం కోసం రైతుల వద్ద నుంచి భూములు తీసుకునే ఆలోచన ఉందని నారాయణ అన్నారు. అయితే ఈ భూములు సేకరించాలా, సమీకరించాలా అనేది ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకోవాల్సి ఉందని నారాయణ చెప్పారు. 30 వేల ఎకరాల్లో ఈ రెండు నిర్మాణాలు పూర్తయితే సుమారు లక్ష మంది యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. రాజధానిలో మొత్తం 92 పనులు చేయాలని వాటిలో 42 పనులకు టెండర్లు పిలిచామన్నారు. ఏడాదిలోపు అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణాలను పూర్తి చేస్తామని, రెండో ఏడాదిలో మిగిలిన పనులు పూర్తి అవుతాయని మంత్రి చెప్పారు. రెండో విడత కింద తీసుకునే భూముల వల్ల మొదటి విడతలో భూములు ఇచ్చిన రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా అన్ని జాగ్రత్తలూ తీసుకుంటున్నామన్నారు. "టెండర్లు అన్నీ దాదాపు పూర్తి అయిపోయాయి. ఈ నెలాఖరు నాటికి ఈ ప్రాంతంలో దాదాపు 15వేల మంది పనులు చేస్తూ ఉంటారు. ఒక సంవత్సరంలోపు అధికారుల భవనాలు పూర్తి చేస్తాం. ఏడాదిన్నర లోపు ట్రంక్ రోడ్లు పూర్తి చేస్తాం. లే ఔట్లలోపు రోడ్లు రెండు సంవత్సరాలలో, ఐకానిక్ టవర్లు మూడు సంవత్సరాలలో కంప్లీట్ చేస్తాము. అన్నీ కూడా పక్కా ప్లాన్?తో ఉన్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్?తో వంద సంవత్సరాలు ముందుకి వెళ్లి ఆలోచిస్తారు. ఇప్పుడు సిటీ అభివృద్ధి చెందాలంటే మంచి ఇంటర్నేషనల్ ఎయిర్?పోర్టు కావాలి, ఒక స్పోర్ట్స్ సిటీ కట్టాలి అనే ఆలోచన ఉంది. అయితే భూ సేకరణ అయితే 5 వేల ఎకరాలు చేయొచ్చు. అయితే భూ సేకరణ చట్టం ప్రకారం రిజిస్ట్రేషన్ విలువ కంటే రెండున్నర రెట్లు వస్తుంది. దీని వలన రైతులు



నష్టపోతారు. దానికంటే భూ సమీకరణకే ఇష్టపడుతున్నారని ఎమ్మెల్యేలు చెప్పడం జరిగింది. అయితే ఎయిర్?పోర్టుకు అయిదు వేల ఎకరాలు మిగలాలి అంటే కనీసం 30 నుంచి 40 వేల ఎకరాలు తీసుకోవాలి. భూ సేకరణా, భూ సమీకరణా అనేది చర్చిస్తాము. త్వరలోనే తుది నిర్ణయం తీసుకుంటాము". -

## రేవంత్ సర్కార్‌పై
# కేంద్ర మంత్రి షాకింగ్ కామెంట్స్

మొదటి పేజి తరువాయి

మోదీ ప్రభుత్వం ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. బీజేపీకి సౌత్‌లో బలపడాలని ఉంటుంది కదా అని అన్నారు. తాము ఎందుకు సౌత్‌కు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటామని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ రంగాల సంస్థలను తాము బలోపేతం చేస్తున్నామని అన్నారు. బీఎస్ఎన్ఎల్, ఎల్ఐసీ , బ్యాంకింగ్ రంగాలను లాభాల్లోకి తీసుకువచ్చామని గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం కూలిపోతే తమకు ఇప్పటికిప్పుడు ఏం వస్తోందని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు సరైన తీర్పు ఇస్తారని చెప్పారు. గుజరాత్ వ్యాపారులకు ఏం పనిలేదా... వారు ఎందుకు రేవంత్ ప్రభుత్వాన్ని కులుస్తారని ప్రశ్నించారు. బీసీల రిజర్వేషన్ పెంచాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తే బీజేపీ ఏ నిర్ణయం తీసుకోదని అన్నారు. బీజేపీ స్వతంత్ర ఆలోచనా చేస్తుందని.. తాము ఎప్పుడు నిర్ణయం తీసుకోవాలో అప్పుడు తీసుకుంటామని స్పష్టం చేశారు. వక్ఫ్‌చట్టన్ని వ్యతిరేకిస్తున్నారంటే భూ బకాసురులకు వత్తాసు పలకడమేనని కిషన్‌రెడ్డి చెప్పారు.



నిలదీశారు. అంబర్‌పేట, బీహెచ్ఈఎల్, శంషాబాద్ విమానాశ్రయం ఫ్లై ఓవర్లు తాను కేంద్రమంత్రిగా ఉండగానే పూర్తి అయ్యాయని గుర్తుచేశారు. త్వరలో నితిన్ గడ్కరీతో వీటిని ప్రారంభిస్తామని, మరికొన్ని నేషనల్ హైవేస్‌కు శంకుస్థాపన చేస్తామని ప్రకటించారు. దేశం మొత్తం మీద ఎంఐఎంకు ఒక స్టాండ్ ఉందని, తెలంగాణకు మరో స్టాండ్ ఉంటుందని విమర్శించారు. దేశవ్యాప్తంగా అన్ని స్థానాల్లో తాము పోటీ చేస్తామని అన్నారు. ఇక్కడ బీజేపీ గెలవకుండా ఉండేందుకు ఎంఐఎం పోటీకి దూరంగా ఉంటుందని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి బ్రాండ్ ఏంటో వచ్చే ఎన్నికల్లో ప్రజలు చెబుతారని కిషన్‌రెడ్డి అన్నారు.

### వక్ఫ్ చట్టంతో ముస్లింలకు న్యాయం..

వక్ఫ్ చట్టంతో పేద ముస్లింలకు న్యాయం తప్ప అన్యాయం జరగదని కిషన్‌రెడ్డి తేల్చిచెప్పారు. వక్ఫ్ బోర్డు తీసుకున్న నిర్ణయంపైన తాము కోర్టుకు వెళ్లే అవకాశం కల్పించామని అన్నారు. వక్ఫ్ చట్టం తెస్తామని తాము మేనిఫెస్టోలో పెట్టలేదన్నారు. ప్రజల ఆమోదంతో మూడోసారి అధికారంలోకి వచ్చామని.. మేనిఫెస్టో అమలు చేశామని గుర్తుచేశారు. అన్యాక్రాంతం అవుతున్న భూములను కాపాడటమే తమ లక్ష్యమని చెప్పారు. వక్ఫ్ భూములపైన అక్రమంగా లబ్ధి పొందిన వారే ఈ ధర్నాలు చేస్తున్నారని అన్నారు. వక్ఫ్ నుంచి ఆదాయం పెంచుతామని, వచ్చిన ఆదాయాన్ని వారికే పంచుతామని స్పష్టం చేశారు. దేవాలయాలకు, వక్ఫ్‌బోర్డుకు పోలిక లేదని... బోర్డులకు మసీదులపై సంబంధం లేదన్నారు. మసీదులకు వచ్చే ఆదాయం దేవాలయానికి వచ్చే ఆదాయంతో పోల్చాలని అన్నారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో తాము గెలుస్తామనే నమ్మకం ఉందని ధీమా వ్యక్తం చేశారు. ఓటర్లు ఏ పార్టీ వారైనా కలుస్తామని.. వారిని తమకు ఓటు వేయమని అడుగుతామని చెప్పారు. పాత బస్తీల్లో హిందువుల కాలనీలు స్లోగా ఖాళీ అవుతున్నాయని కిషన్‌రెడ్డి అన్నారు.

### వారిని భయపెడుతున్నారు..

వారిని భయభ్రాంతులకు గురి చేసి అక్కడి నుంచి వెళ్లిపోయేలా కొంతమంది చేస్తున్నారని కిషన్‌రెడ్డి ఆరోపించారు. పాత బస్తీకి పరిమితమైన ఎంఐఎం ఇప్పుడు న్యూ సిటీకి విస్తరిస్తోందని అన్నారు. ఎర్రగడ్డ, బోరబండ లాంటి ప్రాంతాల్లో ఎంఐఎం విస్తరిస్తోందని చెప్పారు. వీరికి కాంగ్రెస్, బీఆర్ఎస్ సహకరిస్తోందని ఆరోపించారు. ఎవరు అధికారంలో ఉంటే వారితో ఎంఐఎం నేతలు అంటకాగుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ అయినా దాని బాసు మాత్రం అసదుద్దీన్ ఓవైసీనేనని.. అలాగే కాంగ్రెస్ అధినాయకుడు రాహుల్‌గాంధీ అయిన దాని బాసు మాత్రం అసదుద్దీన్ ఒవైసీనే అని ఆరోపణలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ హెచ్‌సీయూ గురించి ఎక్కడ అనలేదని అన్నారు. హైదరాబాద్ అభివృద్ధి కిషన్‌రెడ్డికి ఇష్టం లేదనే మాటలు చిల్లర మాటలని ధ్వజమెత్తారు. ఎవరైనా అభివృద్ధి జరగకూడదని అనుకుంటారా అని ప్రశ్నించారు. రాజకీయంగా మాట్లాడే మాటలకు తాను ఏం సమాధానం చెబుతానని

### సన్నబియ్యంపై క్లారిటీ..

'నేషనల్ ఇజమే నా బ్రాండ్. ఎస్సీ , ఎస్టీలకు రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్రాలకే ఉంటుంది. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం కేటగిరీలు చేస్తుంది. మేము తెలంగాణలో అధికారంలోకి వస్తే సింగరేణి కార్మికులకు టాక్స్ రీయింబర్స్‌మెంట్ ఇస్తాం. ఇప్పటికే ఇచ్చిన ట్యాక్స్ ఎగ్జామ్స్ వల్ల చాలామందికి లబ్ధి జరుగుతుంది. రేషన్ బియ్యం వద్ద ఇచ్చే రసీదు చూస్తే తెలుస్తుందని... ఎవరు ఎంత ఇస్తున్నారనేది. మేము ఇచ్చే 5కిలోలు కాకుండా అదనంగా సన్న బియ్యం రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలి. గాలి మాటలు మాట్లాడటం కాదు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చేవి పాకిస్థాన్ నుంచో, నరేంద్ర మోదీ జేబులో నుంచో ఇవ్వట్లేదు. రేవంత్ రెడ్డి ఇచ్చేవి ఆయన జేబులో నుంచి ఇవ్వడం లేదు. ఎవరిచ్చిన ప్రజల కట్టె ట్యాక్స్ నుంచి ఇచ్చేవే. ప్రజలు కట్టె డబ్బులతోనే ప్రభుత్వాలు నడుస్తున్నాయి. రాష్ట్రం ప్రారంభించే ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చేంత ఇస్తుంది.. మీరు అడిగినంత ఇస్తుంది. ఉత్తరం రాయగానే డబ్బులు ఇస్తుందా. కేంద్రం వద్ద ఏం మిగులు నిధులు లేవు' అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## గతంలో టీటీడీ ఛైర్మన్ గా చేసిన వ్యక్తి
# ఇలా మాట్లాడడమేంటి?: హోంమంత్రి అనిత

మొదటి పేజి తరువాయి

హోంమంత్రి ఆరోపించారు. ముఖ్యంగా తిరుమల తిరుపతి దేవస్థానం వంటి అత్యంత పవిత్రమైన, ప్రజల మనోభావాలతో ముడిపడి ఉన్న అంశాలపై అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో టీటీడీ ఛైర్మన్‌గా పనిచేసిన వ్యక్తి సైతం బాధ్యతారహితంగా, భక్తుల సెంటిమెంట్‌ను దెబ్బతీసేలా మాట్లాడటం సరికాదన్నారు. పింక్ డైమండ్ వంటి కట్టుకథలతో గతంలోనూ దుష్ప్రచారం చేశారని గుర్తుచేశారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చి, మత ఘర్షణలు సృష్టించాలనే దురాలోచనతోనే ఇటువంటి వ్యాఖ్యలు చేస్తున్నారని, వీటిలో ఎంతమాత్రం నిజం లేదని టీటీడీ ఈవో శ్యామలరావు సైతం స్పష్టం చేశారని తెలిపారు. రాష్ట్రంలో కొన్నిచోట్ల ఉద్రిక్తతలు సృష్టించే ప్రయత్నాలు జరిగాయని హోంమంత్రి వెల్లడించారు. నరసన్నపేటలో దేవాలయంపై అన్యమత ప్రార్థనలు రాయడం, చర్చి వద్ద అభ్యంతరకర రాతలు రాయడం వంటి సంఘటనల వెనుక మత కల్లోలాలు సృష్టించాలనే స్పష్టమైన కుట్ర కనిపిస్తోందని అన్నారు. కొందరు పాస్టర్ల ముసుగులో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని, అయితే ప్రభుత్వం సంయమనంతో



వ్యవహరిస్తూ పోలీస్ శాఖ ద్వారా పరిస్థితిని అదుపులో ఉంచిందని వివరించారు. క్రిమినల్ మనస్తత్వం కలిగిన వారు రాజకీయాల్లో ఉంటే ఎటువంటి పరిణామాలు చోటుచేసుకుంటాయో, అటువంటివి పునరావృతం చేసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని, కానీ ప్రభుత్వం పూర్తి అప్రమత్తతతో ఉందని, అలాంటి ప్రయత్నాలను ఆదిలోనే అడ్డుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో ఎక్కడా రాజీ పడేది లేదని, గతంలో ఫ్యాక్షనిజం, నక్సలిజం వంటి తీవ్ర సమస్యలను అదుపు చేసిన ఘనత చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి ఉందని గుర్తుచేశారు. గుజరాత్, మణిపూర్ వంటి ఘటనలు రాష్ట్రంలో పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని హామీ ఇచ్చారు. ఉత్తరాంధ్రలో నేరాలు పెరుగుతున్నాయన్న ఆరోపణలను ఖండించారు. నేరాల నియంత్రణకు సీసీటీవీ కెమెరాలు, డ్రోన్ల వంటి సాంకేతికతను వినియోగిస్తున్నామని, ఏ సంఘటన జరిగినా 24 గంటల్లో నిందితులను పట్టుకుంటున్నామని, పోలీస్ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తోందని తెలిపారు. సిట్ దర్యాప్తులపై అడిగిన ప్రశ్నకు బదులిస్తూ, విచారణ పూర్తయిన వెంటనే ఆధారాలతో సహా దోషులపై చర్యలు తీసుకుంటామని హోంమంత్రి స్పష్టం చేశారు. తొందరపడి చర్యలు తీసుకుని, నిందితులు కోర్టుల నుంచి తప్పించుకునే అవకాశం ఇవ్వబోమని, పక్కా సాక్ష్యాధారాలతో ముందుకెళ్తామని తెలిపారు. తప్పు చేసిన వారు ఎవరైనా చట్టం నుంచి తప్పించుకోలేరని ఆమె గట్టిగా

# చెన్నైకి దమ్మున్న ఓపెనర్ దొరికేశాడు..

ఐపీఎల్ 18వ సీజన్‌లో ఓపెనింగ్ జోడీ కుదరక పవర్ ప్లేలో తేలిపోతున్న చెన్నై సూపర్ కింగ్స్ కు దమ్మున్న కుర్రాడు దొరికాడు. తొలి మ్యాచ్‌లోనే బెదురన్నదే లేకుండా బౌండరీలతో చెలరేగాడు 20 ఏళ్ల షేక్ రషీద్ 19 బంతుల్లోనే 27 రన్స్ కొట్టిన తన ఆగమనాన్ని ఘనంగా చాటాడీ యంగ్‌స్టర్. అంతేకాదు ఇప్పటివరకూ చెన్నై తరఫున ఆడిన ఓపెనర్లలో అతిచిన్న వయస్కుడిగా గుర్తింపు సాధించాడీ చిచ్చరపిడుగు. ఇంతకు ముందు ఈ రికార్డు సామ్ కరన్(%ఖుఎ జబతీథుఅ%) పేరిట ఉండేది. ఆల్‌రౌండర్ సామ్.. 22 ఏళ్ల త132 రోజుల వయసులో సీఎస్కే ఇన్నింగ్స్ ఆరంభించాడు. అయితే.. రషీద్ 20 ఏళ్ల 202 రోజులకే ఓపెనింగ్ చేసి ఈ ఇంగ్లండ్ స్టార్ రికార్డును బద్ధలు కొట్టాడు. మొదటి మ్యాచ్‌లోనే చెలరేగిన ఈ యంగ్‌స్టర్ రూపంలో సీఎస్కేకు దమ్మున్న ఓపెనర్ దొరికాడని పలువురు క్రికెటర్లు అంటున్నారు.

ఆర్థిక కష్టాలు ఎదురైనా

ప్రస్తుతం టాక్ ఆఫ్ ది ఐపీఎల్‌గా మారిన షేక్ రషీద్ మన తెలుగింటి కుర్రాడే. అతడి స్వస్థలం ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు. చిన్నప్పుడు రషీద్ తన ఈడుపిల్లలతో గల్లీ క్రికెట్ ఆడేవాడు. అతడు బంతిని కొడితే పక్కనున్న ఇళ్ల కిటికీలు పగిలిపోయేవి. దాంతో, నువ్వు పెద్దయ్యాక నువ్వు స్టార్ క్రికెటర్ అవుతావని స్నేహితులు, బంధువులు అనేవారు. కుమారుడి ప్రతిభను గమనించిన తండ్రి షేక్ బలిషా వలీ.. ఆర్థిక కష్టాలు ఎదురైనా సరే రషీద్‌ను ప్రోత్సహించాడు. హైదరాబాద్‌లో



శిక్షణ ఇప్పించాడు. కోచ్‌ల దగ్గర మెలకువలతో మరింత రాటుదేలిన రషీద్.. రంజీల్లో ఇరగదీశాడు. దేశవాళీలో ఆంధ్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించిన రషీద్.. టాపార్డర్‌లో విధ్వంసక ఇన్నింగ్స్‌లతో రాణించాడు. 19 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన రషీద్ 37.62 సగటుతో 1,204 పరుగులు సాధించాడు. 12 లిస్ట్ ఏ మ్యాచ్‌లతో పాటు 17 టీ20ల్లో సైతం మెరుపులు మెరిపించాడీ హిట్టర్. కొంతకాలంగా నిలకడగా ఆడుతున్న రషీద్ సీఎస్కే టాలెంట్ స్కౌట్ దృష్టిలో పడ్డాడు. దాంతో, మెగా వేలంలో చెన్నై అతడిని రూ. 30 లక్షలు పెట్టి కొన్నది.

నెట్ బౌలర్లకు అకింతం

ఐపీఎల్‌లో తన తొలి మ్యాచ్‌ను జీవితాంతం గుర్తు పెట్టుకుంటానని అంటున్న రషీద్.. లక్నోపై ఇన్నింగ్స్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'ఓపెనర్‌గా వెళ్లాల్సి రావడంతో ఒకింత నెర్వస్‌గా అనిపించింది. ఎలా ఆడాలి? అనే సందేహం మొదలైంది. అయితే.. ధోనీ, శివం దూబే నా భయాన్ని పోగొట్టారు. ప్రశాంతంగా ఉంటూ నీ స్టయిల్లో ఆడు అని ప్రోత్సహించారు. వాళ్లు చెప్పినట్టే కూల్‌గా ఉండి చెలరేగాను. ఈ ఇన్నింగ్స్‌ను నెట్ బౌలర్లకు అంకితం ఇస్తున్నా. వాళ్లు చాలా అద్భుతంగా బౌలింగ్ చేశారు' అని మ్యాచ్ అనంతరం వెల్లడించాడు రషీద్.

కాంబినేషన్ కుదరక

ఐదుసార్లు ఛాంపియన్ అయిన చెన్నై సూపర్ కింగ్స్ 18వ సీజన్‌లో నిరాశపరచడానికి ఓపెనింగ్ సమస్య ప్రధాన కారణం. రచిన్ రవీంద్రకు తోడుగా ఇన్నింగ్స్ ఆరంభించిన రాహుల్ త్రిపాఠి దారుణంగా విఫలమయ్యాడు. ఆ తర్వాత డెవాన్ కాన్వే( ను ప్రయత్నించగా.. అతడు సైతం దూకుడుగా ఆడలేకపోయాడు. అంతే.. పవర్ ప్లేలో 50 ప్లస్ సైతం కొట్టలేకోయింది సీఎస్కే. అంతేకాదు 180 కంటే ఎక్కువ లక్ష్యాన్ని ఛేదించలేక చతికిలపడుతూ వస్తోంది. లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కెప్టెన్ ధోనీ, కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్‌లు షేక్ రషీద్‌కు అవకాశం ఇచ్చారు. రవీంద్రకు జోడీగా వచ్చిన అతడు.. ఇన్నింగ్స్ తొలి బంతిని ఎదుర్కొన్నాడు. బౌండరీలతో అలరించిన ఈ చిచ్చరపిడుగు.. అవేశ్ ఖాన్ వేసిన 5వ ఓవర్లో ఔటయ్యాడు. 27 రన్స్‌కే వెనుదిరిగినా.. తన దూకుడైన ఆటతో ఆకట్టుకున్నాడీ లెఫ్ట్ హ్యాండర్. వస్తూ వస్తూనే జట్టుకు విజయంలో కీలక పాత్ర పోషించిన రషీద్ తదుపరి మ్యాచుల్లో రవీంద్రతో కలిసి ఓపెనింగ్ చేసే అవకాశముంది.

# అంగన్వాడి కేంద్రంలో పోషణ్ పక్వాడ్ కార్యక్రమం




చోడవరం,ప్రజాస్వామ్యం న్యూస్ ఏప్రిల్ 15 : రావికమతం ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ పుష్ప దేవి ఆదేశాల మేరకు చోడవరం మండలం గోవాడ అంగన్వాడి కేంద్రంలో సెక్టార్ సూపర్వైజర్లు అనిత, పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. 15 రోజులు పాటు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా ఈ సందర్భంగా సెక్టార్ సూపర్వైజర్ అనిత మాట్లాడుతూ బిడ్డ పుట్టి రెండు సంవత్సరాలు ఉంటే వెయ్యి రోజులు పాటు పిల్లలకు మంచి పౌష్టికాహారం సౌరక్షణ పట్ల గర్భిణీలు బాధితులు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. గర్భిణీలు పాలిచ్చే తల్లులకు పోషకాహార లోపాలు తగ్గించడానికి ఆరోగ్యం మెరుగుపరచడానికి ప్రతి సంవత్సరం నిర్వహించే కార్యక్రమం జీవితంలో దృష్టి సారించి ఏప్రిల్ 8 నుంచి 22 వరకు 15 రోజులు ఈ కార్యక్రమంలో నిర్వహిస్తామని తెలిపారు. సూపర్వైజర్లు అనిత, శ్రీదేవి సంబంధిత సెక్టార్ అంగన్వాడి వర్కర్స్ గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యులారా ఇది మీకు తగునా? లోక్ సత్తా



ప్రజాస్వామ్యం న్యూస్ ఏప్రిల్ 15 : బొబ్బిలి .. ఏప్రిల్ 15ః సమాజంలో ఉపాధ్యాయుల తర్వాత అంతటి ఆదరణ, గౌరవం ఉన్న వారు ఎవరు అంటే గుర్తుకు వచ్చేది వైద్యులు అలాంటి వైద్యులే ప్రభుత్వాన్ని మోసం చేసి ముఖ ఆధారిత హాజరు ట్యాంపరింగ్ చేసిన విషయాన్ని పత్రికలలో చూసి ఆశ్చర్యం వేసింది అని లోక్ సత్తా పార్టీ నాయకుడు ఆకుల దామోదర రావు అన్నారు. ఈరోజు ఆయన మాట్లాడుతూ వైద్యుడు అంటే నారాయణుడు అంటారు ఎందుకంటే రోగులకు వైద్యం చేసి ప్రాణాలు కాపాడుతాడు కాబట్టి అలాంటి వైద్యులే తప్పు చేస్తే వారు రోగులకు అదీ పేద వారికి న్యాయంగా ఎలా వైద్యం చెయ్యగలరు అనే అనుమానం కలుగుతుంది అన్నారు. వైద్య ఆరోగ్య శాఖకు చెందిన ఉద్యోగులు ముఖ ఆధారిత గుర్తింపు హాజరు (ఎఫ్ఆర్ఎస్) ను ట్యాంపరింగ్ చేసి వారు విధులకు హాజరు కాకుండా వచ్చినట్లు మోసం చెయ్యడం చాలా బాధాకరం. పీహెచ్సీలు, ప్రాంతీయ ఆసుపత్రులు, జిల్లా కేంద్ర ఆసుపత్రులు, ప్రభుత్వ వైద్య కళాశాల బోధనాసుపత్రుల్లో ఉద్యోగులు ఉదయం 9 గంటలతో పాటు సాయంత్రం 4 గంటలకు ముఖ గుర్తింపు హాజరు వెయ్యాలి. క్షేత్ర స్థాయిలో ఈ విధానం ఎలా అమలు అవుతుందని తెలుసుకునేందుకు ఉన్నతాధికారులు ఈ నెల పదవ తేదీన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తనిఖీ చేసి విస్తు పోయారు. అన్ని జిల్లాల్లో 232 మంది ఫేక్ ముఖ హాజరుతో విధులకు దుమ్మా కొడుతున్నట్టు గుర్తించారు. మరో ముఖ్య విషయం వీరిలో వైద్యాధికారులతో పాటు ఎమ్ఎల్హెచ్పీలు, హెల్త్ అసిస్టెంట్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, వివిధ స్థాయిలలో పనిచేసే శాశ్వత, కాంట్రాక్ట్ ఉద్యోగులు ఉండడం విశేషం. వీరందరికీ అధికారులు నోటీసులు ఇచ్చారు. ఒక పక్క ఏమో ఉద్యోగాలు లేక నిరుద్యోగులు నానా యాతనలు పడి ప్రైవేటు ఉద్యోగాలలో తక్కువ జీతాలకే గొడ్డు చాకిరీ చేస్తుంటే ఇక్కడ ప్రభుత్వ ఉద్యోగులేమో విధులకు హాజరు కాకుండా హాజరయినట్టు చూపించి ప్రజలను, ప్రభుత్వాన్ని మోసం చెయ్యడం ఎంత వరకూ సమంజసం? వైద్య ఆరోగ్య శాఖలో ఉన్న వారందరూ చదువుకున్న వారే మరి వారే ఇలా సాంకేతికతను తప్పు దోవ పట్టించి ట్యాంపరింగ్ చెయ్యడం దారుణం. ఇలాంటి వారు పేద ప్రజలకు ఉచితంగా వైద్యం చేస్తారనుకోవడం మన భ్రమ. కనీసం ఇకనైనా వారి తీరు మార్చుకుని విధులకు సక్రమంగా హాజరయి మంచి వైద్యులుగా ప్రజల మన్ననలు పొందాలని నా విజ్ఞప్తి. ఇంకా మార్పు రాని పక్షంలో అలాంటి వారిని శాశ్వతంగా విధుల నుండి తొలగించి నిజాయితీగా పని చేసే కొత్త వారిని నియమించడం ఉత్తమం. ప్రభుత్వం ఇస్తున్న జీతం తీసుకున్నాక బాధ్యతగా ఎవరి విధులు వారు నిర్వహించడం ధర్మం. ఆ విషయం కూడా మనం గుర్తు చేసే స్థాయికి దిగజారడం వలన వారి విలువ పోగొట్టుకున్నట్టే.

## వైయస్సార్ కాలనీలో యూజీడి సమస్యతో

# అనారోగ్య బారిన పడుతున్న ప్రజలు



మధురవాడ ప్రజాస్వామ్యం న్యూస్ ఏప్రిల్ 15 : విశాఖపట్నం మధురవాడ వైయస్సార్ కాలనీలో మ్యాన్ హౌల్ సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై అధికారుల దగ్గరికి వెళ్లి తమ బాధను చెప్పగా అధికారులు ఆ మ్యాన్ హౌల్స్ మీరే చేయించుకోవాలి ప్రధానమైన మ్యాన్ హౌల్స్ లో ఏదైనా సమస్య వస్తే అది మేం చేస్తాము అని చెప్తున్నారు. అలా అని %ఖ+ఐ% సిబ్బందితో మ్యాన్ హౌల్ చేయించుకుంటే ప్రతిసారి ఐదువేలు రూపాయలకు మించి అవుతుందని, అలాగే తీసిన వ్యర్థాన్ని అక్కడే ఉంచేస్తున్నారని ఆ వ్యర్థాలు మూలంగా వచ్చిన దోమల కారణంగా పిల్లలకు మలేరియా టైఫాయిడ్ లాంటి విష జ్వరాలకు గురై తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. తీసిన వ్యర్థాన్ని బండిలోకి ఎత్తడానికి అదనంగా మరొక వెయ్యి రూపాయలు వసూలు చేస్తున్నారని వైయస్సార్ కాలనీ ప్రజలు అంటున్నారు . అలా చేయించుకున్నప్పటికీ మరలా పదిహేను రోజుల తర్వాత యధా స్థాయికి వస్తుందని అక్కడ ప్రజలు అంటున్నారు. ఇకనైనా అధికారుల దృష్టి సాధించి శాశ్వత పరిష్కారానికి ఈ యొక్క సమస్యను తీసుకొస్తారని కాలనీ ప్రజలు కోరుకుంటున్నారు.



## సత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలో డెక్కన్ ఫైన్ కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ తో పూల్ క్యాంపస్ డ్రైవ్.




విజయనగరం ప్రజాస్వామ్యం న్యూస్ ఏప్రిల్ 15 : సత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలో డెక్కన్ ఫైన్ కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారిచే తేది 15/04/2025 న పూల్ క్యాంపస్ డ్రైవ్ నిర్వహించబడినది. ఇందులో డిగ్రీ కెమిస్ట్రీ మరియు బి టెక్ మెకానికల్ విద్యార్థులకు రిటన్ టెస్ట్, టెక్నికల్ రౌండ్ మరియు ఇంటర్వ్యూ నిర్వహించి 13మంది విద్యార్థులను ఎంపిక చేసుకున్నారు. ఈ ఎంపిక ప్రక్రియను డెక్కన్ ఫైన్ కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ మేనేజర్ శ్రీ. హరి బాబు మరియు మానవ వనరుల శాఖ అధిపతి అయిన కుమారి. అలేఖ్య నిర్వహించారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ రావు మాట్లాడుతూ విద్యార్థులకు ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి అని దానికి వారు ఎల్లప్పుడూ తయారు అయ్యి ఉండాలని విద్యార్థులకు తెలియజేసారు. ఈ సందర్భంగా డెక్కన్ ఫైన్ కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు. సత్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయి దేవ మణి మాట్లాడుతూ విద్యార్థులకు మరిన్ని అవకాశాలను కల్పిస్తామని విద్యార్థులు నైపుణ్యాలను పెంచుకొని సిద్దంగా వుండాలని తెలియజేసారు. ఈ డ్రైవ్ కళాశాల ట్రైనింగ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ లెఫ్టినెంట్ ఎం. ఉదయ్ కిరణ్ ఆద్వర్యం లో జరిగింది.

## నూకంబిక సన్నిధిలో అధినేత క్యాలెండర్ ఆవిష్కరణ.



ప్రజాస్వామ్యం న్యూస్ ఏప్రిల్ 15 : అనకాపల్లి న్యూస్. విశ్వావసు నామ సంవత్సర ఉగాది ప్రత్యేక క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం జరిగింది. ప్రఖ్యాతిగాంచిన అనకాపల్లి శ్రీ శ్రీ నూకాంబిక అమ్మవారి సన్నిధిలో ఆలయ కమిటీ చైర్మన్ పీలా నాగ శ్రీను,(గొల్ల బాబు )ఆలియా కార్య నిర్వహణ అధికారి వెంపలి రాంబాబు చేతుల మీదుగా అధినేత కాలెండర్ ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధినేత మాసపత్రిక ఎడిటర్ కొణతాల మోహన్ రావు, కాపు సంఘ నాయకులు పలకా రాము, ఆలయ ధర్మకర్తలు పొలిమేర ఆనంద్ సూరే సతీష్, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ పైడితల్లి అమ్మవారి దేవర మహోత్సవం :



ప్రజాస్వామ్యం న్యూస్ ఏప్రిల్ 15 : విజయనగరం పట్టణం లో వేంచేసియున్న శ్రీ శ్రీ శ్రీ పైడితల్లి అమ్మవారి దేవర మహోత్సవ ఊరేగింపు 12-05-2025 తేదీ సాయంత్రం 4:00 గంటలకు వనంగుడి నుండి బయలుదేరి గంటస్తంభం మీదుగా హుకుంపేట చేరును.తిరిగి రాత్రి 10:00 గంటలకు హుకుంపేట లో గల శ్రీ అమ్మవారి చదురు వద్ద నుండి తేది 13-05-2025 మంగళవారం ఉదయానికి మూడులాంతర్ల వద్ద గల చదురు గుడికి శ్రీ అమ్మవారు వెంచేస్తారు..అప్పటి నుండి ఉయ్యాల కంబాల ఉత్సవము వరకు శ్రీ అమ్మవారు చదురుగుడి లో కొలువై ఉందురు.

### జిల్లా స్థాయి పోషణ పక్వాడా..

### గర్భిణీ స్త్రీలకు పలు సూచనలు చేసిన అధికారులు..

ప్రజాస్వామ్యం న్యూస్ ఏప్రిల్ 15 : అనకాపల్లి న్యూస్ :పట్టణంలోని ఎస్.ఆర్ శంకరన్ మీటింగ్ హాల్ నందు జిల్లాస్థాయి పోషణ పక్వాడ కార్యక్రమం ఘనంగా జరిగింది. శిశు సంక్షేమ శాఖ ఆద్వర్యం లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా జిల్లా మెడికల్ ఇమ్యునైజేషన్ ఆఫీసర్ చంద్రదేవ్, జిల్లా మహిళా సంక్షేమ శాఖ పిడి కే అనంతలక్ష్మి, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ నాగ శిరీష, నోడల్ ఆఫీసర్ ఎల్.సుజాత,అనకాపల్లి సిడిపిఓ ప్రభావతి, జిల్లా వన్ స్టాప్ ఎస్పై పి.రాములమ్మ పాల్గొన్నారు. ఈనెల 8 నుండి 22 వరకు నిర్వహించిన పోషణ పక్వాడ లో భాగం గా జిల్లా స్థాయి సమావేశం మంగళవారం పట్టణం లో ఏర్పాటు చేశారు. ఈ మేరకు పలువురు అధికారులు మాట్లాడారు.. గర్భం దాల్చిన స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. పౌష్టికాహారం విషయమై అవగాహన కల్పించారు.అదేవిధంగా ఆశా వర్కర్లకు,అంగన్వాడీ టీచర్లకు, ఏఎన్ఎం ల కు కూడా పలు సూచనలు చేశారు. సబ్బవరం సిడిపిఓ వీ.లలిత కుమారి మాట్లాడుతూ.. గర్భం దాల్చిన స్త్రీలు తమ ఆరోగ్యాన్ని ఏ విధంగా కాపాడుకోవాలో పలు సూచనలు చేశారు. పిల్లలకు ఆరోగ్యవంతమైన ఆహారాన్ని తగిన మోతాదులో అందించడం ద్వారా మెదడు మెరుగుపడుతుందన్నారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీలు పలు వ్యాయామాలు చేయడం వలన తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని, పిల్లలు ఎదుగుదలకు మేలని అన్నారు. బిడ్డకు తల్లి పాలు వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.పాలిచ్చే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తల పై కూడా పలు సూచనలు చేశారు.

**జిల్లా పిడి ప్రభావతి మాట్లాడుతూ...**

# పౌష్టిక ఆహారమే బిడ్డకు క్షేమం..!!






ఆశా వర్కర్లు, ఏఎన్ఎం లు, అంగన్వాడీ టీచర్లు పౌష్టిక ఆహారం విషయమై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. తమ ప్రాంతాలలో ఉన్న గర్భిణీ స్త్రీల కు ఎప్పటికప్పుడు ఈ అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. పౌష్టికాహారం తో పాటు నీళ్లను ఎక్కువగా త్రాగడం గర్భిణీ స్త్రీలకు ఎంతో ఆరోగ్యకరమన్నారు. ఎస్ఐ పి.రాములమ్మ మాట్లాడుతూ... గర్భం దాల్చిన స్త్రీలు ఒత్తిడి తగ్గించుకుని జీవించడం వలన బిడ్డ ఆరోగ్యం గా ఉంటుందన్నారు.అటువంటి వాతావరణం కుటుంబ సభ్యులు గర్భిణీ స్త్రీలకు కల్పించాలన్నారు. అంతేకాకుండా పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఐప్రస్తుతం ఉన్న సమాజంలో పని ఒత్తిడి లో పిల్లలతో సమయాన్ని గడపలేని పరిస్థితులు తల్లిదండ్రులకు నెలకొంటున్నాయని దాని ద్వారా విద్యార్థులు సమాజంలో పలు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ వారి జీవితాలను తప్పుతోవ పట్టించుకుంటున్నారన్నారు. తల్లితండ్రులు కుదిరినంత సమయం పిల్లలతో గడపడం మంచిదన్నారు. అలాగే శక్తి యాప్ యొక్క ప్రయోజనాలను వివరించారు. ఫోక్సో చట్టం గురించి అలాగే బాల్య వివాహాల వల్ల కలిగే ఇబ్బందుల గురించి వివరించారు.ప్రజలకు ఏటువంటి సమస్యలు ఎదురైనా పోలీస్ శాఖ దృష్టికి తీసుకురావాలని, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా సూచనల మేరకు ప్రజలకు నిత్యం అందుబాటులో వుంటామని ఆమె తెలిపారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం, పిల్లలకు అన్నప్రాసం చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన పలు రకాల పిండివంటల ఎగ్జిబిషన్ ను అధికారులు, ప్రజలు తిని తిలకించారు. ఈ కార్యక్రమంలో సూపరిడెంట్ పద్మకళ, సీనియర్ అసిస్టెంట్ ఎమ్.డి మొహద్దిన్, డిస్టిక్ కో ఆర్డినేటర్ వై రాజు, కిరణ్, జ్యోతి, డీసీబీ సిబ్బంది, ఓఎస్సి సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు,ఆశ వర్కర్లు, ఏఎన్ఎం లు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేయుటకు చర్యలు

### పరిశ్రమలలో భద్రత ప్రమాణాలు పాటించాలి

### జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్




ప్రజాస్వామ్యం న్యూస్ ఏప్రిల్ 15 : అనకాపల్లి,న్యూస్ :ఏప్రిల్ 15: జిల్లా ను పారిశ్రామికంగా అభివృద్ధి చెందుటకు, పరిశ్రమల స్థాపనకు అవసరమైన చర్యలు సత్వరమే తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధికారులకు తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) జిల్లా స్థాయి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గత సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలను అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏక గవాక్ష విధానం క్రింద ఈ జిల్లా ఏర్పడినప్పుడు నుండి ఇప్పటివరకు 2,1,77 దరఖాస్తులు వివిధ శాఖల అనుమతి కోసం దరఖాస్తు చేసుకోగ వాటిలో 2,077 ధరఖాస్తులను అమోదించడం జరిగిందని తెలిపారు. పెండింగ్ దరఖాస్తుల అనుమతులు యొక్క వివరాలను వివిధ శాఖల అధికారుల తో మాట్లాడి నిర్ణిత సమయంలో అమోదించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ద్వారా జిల్లాలో 41 పరిశ్రమలకు సంబందించిన వివిధ రాయితీల కొరకు 121 దరఖాస్తులకు గాను 12.91 కోట్ల రూపాయలకు కమిటీ లో ఆమోదం తెలిపామన్నారు. ప్రధాన మంత్రి ఉపాధి కల్పనా కార్యక్రమం మరియు ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకాల అమలు తిరు మరియు పురోగతి పై %ఆ%సమీక్షించారు. సురక్షిత తనిఖీ - ప్రమాదకర, హానికర పరిశ్రమల తనిఖీల పై సమీక్షా నిర్వహించారు 2024 అక్టోబర్ 1 నుండి ఇప్పటి వరకు మొత్తం 196 పరిశ్రమలకు గాను 160 పరిశ్రమలకు తనిఖీలు చేయడం జరిగిందని, తనిఖీలలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు ఆ పరిశ్రమలకు 420 పని తిరు మెరుగుదల సూచనలను ఇవ్వడం జరిగిందని ఆమె తెలిపారు ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక వసతుల కల్పనా సంస్థ (ఏ పి ఐ ఐ సి ) వారు నూతనంగా మంజూరు చేయుబోవు స్థలాల పై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశానుసారం ప్రతి నెల జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు ఈ సమావేశంలో అనకాపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి షేక్.అయిషా, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ వి.ఆది శేషు, ఎ.పి.ఐ.ఐ.సి జి .ఎమ్. ఎస్ నరసింహారావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇ.ఇ. ముకుందా రావు, జిల్లా రిజిస్ట్రార్ మన్మధరావు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి ఆర్.వెంకటరమణ, జిల్లా రవాణా శాఖ అధికారి మనోహర్, ఇతర జిల్లా అధికారులు, తదితరులు

## ఘనంగా జరిగిన నర్సింగరావు పుట్టినరోజు వేడుకలు.



ప్రజాస్వామ్యం న్యూస్ ఏప్రిల్ 15 : అనకాపల్లి న్యూస్ : మల్ల వరహా నరసింగ రావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాడ్రాపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనిచేసే దగ్గర కేక్ కట్ చేసి వారికి సుమారుగా 280బేసిన్లు,రెండు వందల 80 బేసిన్లు ,స్వీట్లు కూల్డ్రింక్స్ బర్తడే సందర్భంగా పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ నరసింహారావు ప్రజల మనిషి మీ గ్రామంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ కష్టసుఖాల్లో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ మీ గ్రామంలో ఇలాంటి నాయకుడు ఉండడం మీ గ్రామ ప్రజలకు అదృష్టం ఎప్పుడు చూసినా మా గ్రామానికి ఏదో ఒక పని చేయాలని చెబుతూ ఉంటాడు. అలాగే జనసేన మండల పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం మాట్లాడుతూ నర్సింగరావు నేను కలిపి చదువుకోవడం జరిగింది. అప్పటినుండి కూడా నర్సింగ్ రావు యొక్క సేవా కార్యక్రమాలు,మేము చెయ్యాలని అనుకుంటాం కానీ అంత ఓపిక మా దగ్గర ఉండదు మీ గ్రామంలోనే కాదు మండలంలోని నర్సింగ్ రావుకి మంచి పేరు ఉంది అని చెప్పారు.అలాగే బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మల్ల కాలేశ్వరావు,మాట్లాడుతూ ఈరోజు కూటమి నాయకులు అందరం నరసింగ రావు సి ఎస్ ఎ టువంటి సేవా కార్యక్రమంలో మేము కూడా చూసి నేర్చుకోవాలి అని అన్నారు.అలాగే మల్ల,రాజేష మల్లశేషు, తదితరులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు.

## కూటమి ప్రభుత్వము తోనేవిద్య

# వ్యవస్థకు అభివృద్ధికి ముందడుగు.

### రాష్ట్ర ప్రభుత్వవిప్ కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయిక జగదీశ్వరి






జియ్యమ్మవలస/కురుపాం/ ప్రజాస్వామ్యం న్యూస్ ఏప్రిల్ 15 : పార్వతీపురం మన్యం జిల్లా, కురుపాం మండలం, పెదగొత్తిలి పంచాయితీ కేంద్రం పరిధిలోని కోలిసగూడ, ఆరికకొరిడి గ్రామాల్లో నూతనంగా నిర్మించిన స్కూలు కాంపౌండ్ వాల్స్ ను మంగళవారం పెద్ద గొత్తలీ గ్రామ సర్పంచ్ తాడింగిలోకనాథం. ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ అలాగే కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ తెలుగుదేశం పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్.రాష్ట్ర జనసేన పార్టీ అధినేత ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్. రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు రాజమహేంద్రవరం పార్లమెంటు సభ్యురాలు. దగ్గుపాటి పురందేశ్వరి. సమక్షంలో విద్య అభివృద్ధిపై ముందడుగు వేయడం జరుగుతుందని ప్రభుత్వ విప్ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి తెలిపారు. అలాగే పెదగొత్తిలి గ్రామంలో ఎమ్మెల్యే కి మహిళలు, గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రజలనుండి వినతులను స్వీకరించడం జరిగిందన్నారు. వినతులు పరిశీలించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు తెలియజేసి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే గ్రామ మహిళా మండలి సభ్యులు ఎమ్మెల్యే సన్మానం కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కలిసేటి కొండయ్య, మాజీ ఎంపీపీ రమణమూర్తి, నియోజకవర్గ మహిళా కార్యదర్శి వెంపటాపు భారతి, నియోజకవర్గ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి అడ్డాకుల నరేష్, మాజీ కోఆప్షన్ సభ్యులు రంజిత్ కుమార్ నాయకో, మాజీ సర్పంచ్ బి అనసూయ, మాజీ ఎంపిటిసి ఎన్ పద్మావతి, నాయకులు సింహాచలం విప్లవ కుమార్ ఆనందరావు, శంకర్, రామకృష్ణ, ఎంపీడీవో ఉమామహేశ్వరి, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## మన మిత్ర - ప్రజల చేతిలో ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్

## కరపత్రాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్,



ప్రజాస్వామ్యం న్యూస్ ఏప్రిల్ 15 : అనకాపల్లి,న్యూస్ :ఏప్రిల్ 15బీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "మన మిత్ర-ప్రజల చేతిలో ప్రభుత్వం" (వాట్సాప్ గవర్నెన్స్ ) కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మంగళవారం తన ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ పౌర సేవలను సులభతరంగా ప్రజలకు అందించడమే వాట్సాప్ గవర్నెన్స్ లక్ష్యమని తెలియజేస్తూ వాట్సాప్ నందు 9552300009 నెంబర్ ను మనమిత్ర పేరుతో నమోదు చేసుకుని హాయ్ అనే సందేశం పంపడం ద్వారా వివిధ రకాల ప్రభుత్వ సేవలను పొందవచ్చని, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.%జూ ప్రస్తుత కాలంలో సైబర్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని డిజిటల్ అరెస్టులు పట్ల అప్రమత్తంగా ఉండాలని.సైబర్ మోసాలకు సంబంధించి ఎటువంటి అనుమానం వచ్చిన టోల్ ఫ్రీ నెంబర్ 1930 నకు కాల్ చేయవలసిందిగా తెలిపారు. మహిళలు మరియు చిన్నారుల భద్రతకు సంబంధించి ప్రభుత్వం ప్రవేశపెట్టిన శక్తి యాప్ ను స్మార్ట్ఫోన్లోని ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకొని మొబైల్ నెంబర్ తో రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా ఆపద సమయంలో పోలీస్ శాఖ వారి సహాయ సహకారాలు పొందగలమని. శక్తి యాప్ ఆపదవేల మీ ఆత్మీయ నేస్తంగా ఉపయోగపడుతుందని తెలియజేశారు. పై కార్యక్రమాలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని ఎంపీడీవోలకు మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా గ్రామ వార్డు సచివాలయల అధికారి ఎస్.మంజులవాణి, నర్సీపట్నం డివిజనల్ అభివృద్ధి అధికారి ఉదయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# మూలపేట గ్రామం లో గ్రామ సభ.

అనకాపల్లి న్యూస్ :ప్రజాస్వామ్యం న్యూస్ ఏప్రిల్ 15 : మునగపాక మండలం, మూలపేట గ్రామపంచాయతీలో, గ్రామసభ, నిర్వహించారు.ఈ కార్యక్రమంలో, కూటమి నాయకులు, ఆడారి జనార్ధన్, మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు , పాల్గొని, గ్రామ అభివృద్ధికి ,ప్రియతమ నాయకులు, శాసనసభ్యులు, సుందరపు విజయ్ కుమార్ , ఆదేశాలతో, గ్రామ అభివృద్ధి, జరుగుతుందని, తెలియజేసారు.. గ్రామ ప్రజలకు, తడి చెత్త, పొడి చెత్త,వేసే డొక్కులను, పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో, సర్పంచ్ భీ శెట్టి గంగప్పల నాయుడు , ఉప సర్పంచ్ దేవి పంచాయతీ సెక్రెటరీ మొ ల్లేటి గంగాధర్ ,వార్డు సభ్యులు ,కూటమి నాయకులు ,కాంద్రేగుల నాగేంద్ర, శరగ డం నాగేశ్వరరావు, కొ లుసు వెంకట అప్పారావు, బీసెట్టి నాగేశ్వరరావు, ఆడారి సన్యాసిరావు, కని శెట్టి బుజ్జి , కాంద్రేగుల నాగేశ్వరరావు, ఆడారి గోవిందరావు, సరగడం గంగరాజు కాంద్రేగుల ఆదినారాయణ ,బాబ్జి, మొదలగు, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

## చిన్న తరహా నీటి వనరుల గణన సర్వే

## : జిల్లా ప్రణాళిక అధికారి పి. వీర్రాజు




ప్రజాస్వామ్యం న్యూస్ ఏప్రిల్ 15 : పాచిపెంట మన్యం జిల్లా.. జిల్లా ప్రణాళిక అధికారి పి. వీర్రాజు మాట్లాడుతూ ప్రతి ఐదేళ్లకు ఒక్కసారి చిన్న తరహా నీటి వనరుల గణన సర్వే చేపట్టడం జరుగుతుందని అందులో భాగంగా ఈరోజు పాచిపెంట మండలంలో తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్, డిప్యూటీ తాసిల్దార్, ఏఎస్ఓ, వీఆర్వోలుకు సర్వేపై మీటింగ్ కండక్ట్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ ఒక్క సర్వే ముఖ్య ఉద్దేశం చెరువులు, బోర్లు, నూతులు,వాటర్ బాడీస్, చెక్ డాం క్రింద సాగునీటి వనరులు, మరియు చిన్న తరహా ప్రాజెక్ట్ క్రింద సాగయ్యే భూములు వివరాలు నమోదు చేయాలని చెరువులు కింద ఆయకట్టు నీరు ఎంతవరకు అందుతున్నది అనేది నమోదు చేయాలని అలాగే బోర్ వేల్ మెయింటెనెన్స్ సంవత్సరానికి ఎంత ఖర్చు అవుతున్నది అనే విషయాన్ని నమోదు చేయాలని తెలిపారు. సన్నకారు రైతులు వివరాలను నమోదు చేయాలని తెలిపారు. అలాగే ప్రతి రైతు యొక్క క్రాప్ డేటా తోపాటు ఈ సర్వే సంబంధించిన వివరాలు నమోదు చేయాలని వీఆర్వోలను ఆదేశించారు. అలాగే ఈ సర్వే యొక్క మోనిటరింగ్ అధికారిగా తాసిల్దార్ మరియు డిప్యూటీ తాసిల్దార్ చూస్తారని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో తాసిల్దార్ డి రవి, డిప్యూటీ తాసిల్దార్ చంద్రశేఖర్, ఏఎస్ఓ,వీఆర్వోలు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యం తెలుగు దినపత్రిక PRAJASWAMYAM TELUGU DAILY



# జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేయుటకు చర్యలు

## పరిశ్రమలలో భద్రత ప్రమాణాలు పాటించాలి

## జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



**ప్రజాస్వామ్యం న్యూస్ ఏప్రిల్ 15 :** అనకాపల్లి,న్యూస్ :ఏప్రిల్ 15: జిల్లా ను పారిశ్రామికంగా అభివృద్ధి చెందుటకు, పరిశ్రమల స్థాపనకు అవసరమైన చర్యలు సత్వరమే తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధికారులకు తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) జిల్లా స్థాయి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గత సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలను అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏక గవాక్ష విధానం క్రింద ఈ జిల్లా ఏర్పడినప్పుడు నుండి ఇప్పటివరకు 2,1,77 దరఖాస్తులు వివిధ శాఖల అనుమతి కోసం దరఖాస్తు చేసుకోగ వాటిలో 2,077 ధరఖాస్తులను అమోదించడం జరిగిందని తెలిపారు. పెండింగ్ దరఖాస్తుల అనుమతులు యొక్క వివరాలను వివిధ శాఖల అధికారుల తో మాట్లాడి నిర్ణిత సమయంలో అమోదించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత



అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ద్వారా జిల్లాలో 41 పరిశ్రమలకు సంబందించిన వివిధ రాయతీల కొరకు 121 దరఖాస్తులకు గాను 12.91 కోట్ల రూపాయలకు కమిటీ లో ఆమోదం తెలిపామన్నారు. ప్రధాన మంత్రి ఉపాధి కల్పనా కార్యక్రమం మరియు ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పధకాల అమలు తిరు మరియు పురోగతి పై సమీక్షించారు. సురక్షిత తనిఖీ –ప్రమాదకర, హానికర పరిశ్రమల తనిఖీల పై సమీక్షా నిర్వహించారు 2024 అక్టోబర్ 1 నుండి ఇప్పటి వరకు మొత్తం 196 పరిశ్రమలకు గాను 160 పరిశ్రమలకు తనిఖీలు 9చేయడం

# ఎలక్ట్రికల్ వైర్లు తగిలి టిప్పర్ లారీ దగ్ధం



**ప్రజాస్వామ్యం న్యూస్ ఏప్రిల్ 15 :** పాచిపెంట మన్యం జిల్లా.. పాచిపెంట మండలం కేరింగి పంచాయతీ పనుకువలస జంక్షన్ దగ్గర లారీకి కరెంట్ వైర్లు తగిలి మంటలు చెల్లరీగానే స్థానికులు తెలిపారు. ఈ యొక్క లారీ 9129 అన్నపూర్ణ కన్స్ట్రక్షన్ కు చెందిందిగా తెలిపారు. ఈ యొక్క ప్రమాదంలో డ్రైవరు అప్రమత్తతో రక్షించు కోగలిగాడని తెలిపారు. ఈ పరిస్థితిని జనరల్ బాడీ మీటింగ్ లో ఎలక్ట్రికల్ ఏఈ సమస్యను తెలిపామని సర్పంచ్ నచ్చయ్య ఎంపిటిసి సభ్యులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు పింపురు పట్టిన పోల్స్ ను తీసి కొత్త స్తంభాలు వేసి ఎలక్ట్రికల్ లైన్లు బాగు చేయవలసిందిగా కోరుతున్నామని తెలిపారు. లేనియెడల మా ప్రాణాల మీదకు వస్తుందని తెలిపారు.

# యువతి యువకులకు ఉద్యోగ అవకాశం

# : కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్



**ప్రజాస్వామ్యం న్యూస్ ఏప్రిల్ 15 :** మన్యం జిల్లా.. ఐటిసి మరియు ప్రధమ్ సంయుక్తంగా నిరుద్యోగ యువతీ యువకులకు శిక్షణ, ఉద్యోగ కల్పన జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రధమ్ సంస్థ ద్వారా వెనుకబడిన, అర్థాంతరముగా స్కూల్ మానివేసిన 18 నుండి 30 సం౹౹ల మధ్య వయస్సు గల యువతీ యువకులకు ఒకేషనల్ స్కిల్స్ కోర్సులలో (ఫుడ్ బేవరేజి సర్వీస్, హౌస్ కీపింగ్ సర్వీస్, ఫుడ్ ప్రొడక్షన్ కోర్సు, జనరల్ డ్యూటీ అసిస్టెంట్,ఎలక్ట్రిషియన్, వెల్డింగ్) 45 రోజులు శిక్షణ ఇస్తుందని అన్నారు. కనీస విద్యార్హత 8వ తరగతి పాస్ అయిఉండాలని, శిక్షణ అనంతరం ఉద్యోగ అవకాశం కల్పించడం జరుగుతుందని ఆయన చెప్పారు. శిక్షణ కాలంలో భోజన వసతి, యూనిఫామ్, షూస్, శిక్షణకు ఉపయోగించే స్టడీ మెటీరియల్ ఉచితంగా అందిస్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు. వివరాలకు 9676965949 ఫోన్ నంబర్ కు సంప్రదించవచ్చని ఆయన సూచించారు.

# మే 10న జాతీయ లోక్ అదాలత్



**ప్రజాస్వామ్యం న్యూస్ ఏప్రిల్ 15 :** మన్యం జిల్లా.. న్యాయస్థానాలలో పెండింగ్‌లో ఉన్న కేసుల సంఖ్యను తగ్గించడానికి, వివాదాలను ముందు దశలోనే పరిష్కరించడానికి లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు రెండవ అదనపు జిల్లా జడ్జి మరియు మండల న్యాయ సేవా కమిటి అధ్యక్షులు ఎస్ . దామోదర రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 సంవత్సరానికి సంబంధించి మే 10వ తేదీన మొదటి జాతీయ లోక్ అదాలత్ జిల్లా కోర్ట్ ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. లోక్ అదాలత్ ద్వారా ప్రజలు పెండింగ్ లో ఉన్న కేసులను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవచ్చునని సూచించారు. సివిల్, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, మోటార్ ప్రమాద పరిహార కేసులు, ఇతర వివాదాలను పరిష్కరించడానికి లోక్ అదాలత్ వారదిగా ఉపయోగపడుతుందని అన్నారు. కక్షిదారులు రాజీ చేసుకోవడం వల్ల ఖర్చులు తగ్గుతాయని, మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. సంవత్సరాల తరబడి కోర్టుల చుట్టూ తిరిగేకన్నా కేసులను సామరస్యం పరిష్కరించుకుని రాజీ చేసుకోవడమే ఉత్తమ మార్గమని తెలిపారు. కోర్టుకు ఎటువంటి ఫీజు చెల్లించకుండా, కేసులు రాజీ చేసుకోవచ్చని సూచించారు. కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులు పరిష్కారమైతే కోర్టుకు మొదట చెల్లించిన రుసుమును కక్షిదారులకు కోర్ట్ తిరిగి చెల్లిస్తుందన్నారు. లోక్ అదాలత్ లో బాధితులకు న్యాయం త్వరగా లభించే అవకాశం ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్క కక్షిదారుడు వినియోగించుకుని లబ్ది పొందాలని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

# సెకండ్ గ్రేడ్ టీచర్ పరీక్షకు దరఖాస్తులు ఆహ్వానం

**ప్రజాస్వామ్యం న్యూస్ ఏప్రిల్ 15 :**మన్యం జిల్లా.. సెకండ్ గ్రేడ్ టీచర్ పరీక్షల ఆన్లైన్ శిక్షణకు ఎస్,సి. ఎస్టీ అభ్యర్డుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికారిత అధికారి ఈ.అప్పన్న మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. టి.ఇ.టి పరీక్ష ఉత్తీర్ణులై, సెకండ్ గ్రేడ్ టీచర్, స్కూల్ అసిస్టెంట్ పరీక్షకు అర్హులైన స్థానికులైన వెనుకబడిన తరగతులు మరియు ఆర్థికంగా వెనకబడిన తరగతుల అభ్యర్డులు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యర్డులకు ఆన్లైన్ ద్వారా శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్డులు డిగ్రీ మార్క్ లిస్ట్, కుల, ఆదాయ, స్థానికత తెలిపే ధ్రువీకరణ పత్రాలు, డియస్సీ కి ఎంపికైన అభ్యర్డులు టి.ఇ.టి. (టీచర్ ఎలిజబులిటి టెస్ట్) మార్క్ లిస్ట్ జెరాక్స్, పాస్ పోర్ట్ ఫొటోలు 2 దరఖాస్తుతో జత చేయాలని సూచించారు. పూర్తి చేసిన ధరఖాస్తులను జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికారత అధికారి కార్యాలయం, ఆర్.సి.యం. స్కూల్, రూం నెంబర్ 8, ఆర్ టిసి కాంప్లెక్స్ ఎదురుగా పార్వతీపురం నందు పని వేళల్లో సమర్పించాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

# దివిస్ ఆధ్వర్యంలో ఘనంగా

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు...




**ప్రజాస్వామ్యం న్యూస్ ఏప్రిల్ 15 :**.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా రమాబాయి అంబేద్కర్ యువజన సంఘం, సిటీనగర్ ఆర్గనైజేషన్ కమిటీ దివిస్ వారి ఆర్థిక సహాయంతో యువతకు పలు రకాల ఆట పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి తగిన బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఎస్ఆర్ ప్రతినిధి శ్రీనివాస్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ దివిస్ యాజమాన్యం యువతలో చైతన్య కల్పించడానికి ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తుంది అందులో భాగంగా రామా బాయ్ అంబేద్కర్ యువజన సంఘం ఆర్గనైజేషన్ కమిటీకి 40 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసిందని మంగళవారం చెక్కు అందజేశారు ఆర్గనైజేషన్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మా గ్రామ అభివృద్ధిలో పలు రకాల కార్యక్రమాలు నిర్వహించి మమ్మల్ని చైతన్య పరుస్తున్నందుకు దివిస్ యాజమాన్యం కు ధన్యవాదములు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఆర్ ప్రతినిధి కే నరసింహ, ఆర్గనైజేషన్ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# పకృతి వ్యవసాయం తోనే మంచి ఆరోగ్యం మజ్జి వెంకట్రావు



**ప్రజాస్వామ్యం న్యూస్ ఏప్రిల్ 15 :** ఆనందపురం మండలం (తర్లువాడ పంచాయతీ)లో మంగళ వారం పకృతి వ్యవసాయం చేసే రైతులు అందరికి నా సంపూర్ణ సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చి రైతులు ను యంపిపి మజ్జి వెంకట్రావు ప్రోత్సహించారు జాతీయ ఆహార సంస్థ అధికారులు ఆధ్వర్యంలో తర్లువాడ పంచాయతీ లో వెంకట్రావు ముఖ్య అతిథిగా విచ్చేసి పకృతి వ్యవసాయాన్ని అన్ని విదాల ముందుకు తీసుకుని వెళ్ళే విధానం పై గ్రామ సభ ఏర్పాటు చేయడం జరిగింది కార్యక్రమం లో భాగంగా తర్లువాడ పంచాయతీ లో పకృతి వ్యవసాయం లో నవ ధాన్యాలు సాగుతో పంట పండించడం ప్రారంభించి సంవత్సర కాలం అంతా ఆదాయం వచ్చేలా ఎటియం (ఆటోమేటెడ్ టెల్లర్ మిషన్) అనుకరణ మరియు ఎ గ్రేడ్ అనుకరణ లో పంటలను సాగు చేసి అధిక దిగుబడులు సాదించిన ఉత్తమ రైతులు సిరపురపు నర్సయ్యమ్మ మరియు చందల కృష్ణమ్మ లను యంపిపి మజ్జి వెంకట్రావు మరియు అధికారులు నాయకులు ఘనంగా సన్మానించడం జరిగింది నా కున్న 20 సెంట్లు భూమిలో పి.యం.డి.ఎఫ్ (మట్టి కొట్టుకెళ్ళని సాగు) ఏటియం అనుకరణ వలన 40.000 రూ లాభం పొందానని ఈ వ్యవసాయ సాగు కోసం మజ్జి వెంకట్రావు ప్రోత్సాహం వలన చేయగలిగానని ఉత్తమ రైతు సన్మాన గ్రహీత కృష్ణమ్మ రైతులకు విళరించారు అనంతరం మజ్జి వెంకట్రావు మాట్లాడుతూ పకృతి వ్యవసాయం అంటె సేంద్రీయ ఎరువులైన ఆవు పేడ, ఆహార వ్యర్థాలు




మురుగుపెట్టడం ద్వారా తయారవుతాయని, అంతే కాక పంటల విషయంలో విష పదార్థాలు ఉండవని వ్యవసాయం రంగంలో పకృతి వ్యవసాయం చేయడం వలన రైతులు కు అధిక ఆదాయం తో పాటు పెట్టుబడి రుసము తగ్గుతుంది అని, అలాగే పంట పండించే భూమి సారవంతం గా తయారై ఆహార పదార్థాలు కూడా మంచి ఆరోగ్యాన్ని అందించి జోవోనోపాది మెరుగుపడుతుంది అంతేకాక పకృతి వ్యవసాయం లో పండించిన పంటలకు మార్కెట్ లో అధిక రుసములు ఉన్నాయని దీని వలన పంట పండించే రైతులు ఆర్థికంగా నిలదొక్కుకునే పరిస్థితి నెలకొంటుంది అని ఎరువులు ఉపయోగించి చేసే సాగు వలన నేల ఆకృతిని మెరుగుపరుస్తూ నీటిని నిల్వ చేసుకనేందుకు ఉపయోగకరంగా ఉంటాయని సేంద్రీయ వ్యవసాయం పకృతి సిద్దమైన పర్యావరణ అనుకూలమైన జీవాదారిత వ్యవసాయం కనుక రైతులు అందరూ పకృతి వ్యవసాయం చేయడంలో అందరూ ముందుండాలని ఓ రైతు బిడ్డ గా ఇదే నేను కోరుకుంటున్నానని ఈ విషయంలో మీకు నా సంపూర్ణ మద్దతు సహాయ సహకారాలు ఉంటాయని మాట్లాడారు పకృతి వ్యవసాయ సాగు విషయంలో తమకు సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తానన్న మజ్జి వెంకట్రావు పట్ల రైతులు సంతోషం తో హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు తాట్రాజు అప్పారావు - పంచాయతీ కార్యదర్శి దనుంజయ్ రావు - పకృతి వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస చక్రవర్తి - మండల మోడల్ మేకర్ రామారావు - రైతులు తథితరులు పాల్గొన్నారు

# రెన్యువల్స్ ప్రీమియం సగానికి తగ్గింపు

నూతన లీజుల కాలపరిమితి పెంపు, ఆక్షన్ విధానానికి స్వస్తి

పాతకేసుల పరిష్కారానికి ఓటీఎస్.. జరిమానాలు భారీగా తగ్గింపు

కాంట్రాక్ట్ ఏజెన్సీ ద్వారా రాయల్టీ వసూలు

నూతన పాలసీకి కేబినెట్ ఆమోదం

హర్షం వ్యక్తంచేసిన పరిశ్రమ వర్గాలు




ఎన్నికల నాటి హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంది. గడ్డుపరిస్థితిని ఎదుర్కొంటున్న గ్రానైట్ పరిశ్రమను గాడిన పడేలా చేసేందుకు నూతన మైనింగ్ పాలసీని రూపొందించింది. మంగళవారం దానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. గత ప్రభుత్వం అనుసరించిన అస్తవ్యస్త విధానాలతో పరిశ్రమ పూర్తిస్థాయిలో దెబ్బతింది. ఈ పరిస్థితులను సరిదిద్ది పరిశ్రమకు ఊతం ఇచ్చేలా నిర్ణయాలు తీసుకోవాలని పాదయాత్ర సమయంలో లోకేష్‌కు గ్రానైట్ అసోసియేషన్ నాయకులు వినతిపత్రం అందజేశారు. కచ్చితంగా పరిశ్రమను కాపాడతామని ఆయన హామీ ఇచ్చారు. దాని కోసం వేయికళ్లతో ఎదురుచూస్తున్న పరిశ్రమ వర్గాలు నూతన పాలసీతో ఊపిరిపీల్చుకున్నాయి. ప్రభుత్వ నిర్ణయంపై హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నాయి. చీమకుర్తి, ఏప్రిల్ 15 రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఆమోదించిన నూతన పాలసీతో కష్టాల్లో కొట్టుమిట్టాడుతున్న గ్రానైట్ పరిశ్రమకు ప్రాణం పోసినట్లైంది. అందులో ఊరటనిచ్చే అంశాలే ఎక్కువగా ఉన్నాయి. అదేవిధంగా కాసిన్ని చేదు గుళికలు సైతం చోటుచేసుకున్నాయి. మొత్తం మీద గత ప్రభుత్వ హయాంలో అమలు చేసిన విధానం వలన అనేక పరిశ్రమలు మూతపడగా, ప్రస్తుత సర్కారు నూతన పాలసీ ఊరటనిచ్చింది. ఉద్యోగ అవకాశాలను పెంపొందించడమే కాక ప్రభుత్వంపై నమ్మకం పెంపొందించేలా, ప్రభుత్వ ఖజానాకు ఆదాయం సమకూరే విధంగా ఉంది.

### మైనింగ్ పాలసీలో ప్రధానాంశాలు ఇవీ..

2021లో కొవిడ్ అనంతరం గ్రానైట్ ఖనిజంపై అప్పటికే పెంచిన రాయల్టీకి అదనంగా 50శాతం కన్సిడరేషన్ అమౌంట్‌ను వసూలు చేయాలని అప్పటి వైసీపీ ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో కొవిడ్ వలన కుప్పకూలిపోయిన పరిశ్రమకు మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లు అయింది. ఇప్పుడు కూటమి ప్రభుత్వం దాన్ని పూర్తిగా రద్దుచేసింది. - సీనరేజీ ఫీజును సవరిస్తూ భారం లేకుండా రూపొందించారు. టన్నేజీ ఆధారిత ఒకే విధమైన సీనరేజీ ఫీజు ప్రవేశపెట్టారు. ఇటీవల కాలంలో చైనాకు ఎగుమతులు చేసే గెలాక్సీ బ్లాకులను టన్నేజీ ఆధారంగా కొనుగోలుకు బయ్యర్లు సుముఖత వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకూ క్యూబిక్ మీటర్లలో జరుగుతుండటం ఎగుమతులకు ఇబ్బందిగా మారింది. ఇప్పుడు టన్నేజీ విధానం వలన ఎగుమతుల ప్రక్రియ సులభతరం అవుతుంది. - గత వైసీపీ ప్రభుత్వం మైనింగ్ లీజుల మంజూరు ప్రక్రియను మార్చివేసింది. అప్పటివరకు అమలులో ఉన్న ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ విధానాన్ని రద్దుచేసి వేలం ద్వారా లీజుల మంజూరును 2022లో ప్రవేశపెట్టింది. తమకు అనుకూలంగా ఉన్న వారికి లీజులు మంజూరు చేసే దొడ్డిదారి ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. దీని వలన 6వేలకుపైగా దరఖాస్తులు అర్హత కోల్పోయాయి. ఇపుడు నూతన పాలసీలో ఆక్షన్ పద్ధతిని రద్దు చేసి పాతపద్ధతినే పునరుద్ధరించనున్నారు. - రెన్యువెల్స్‌కి కూడా వసూలు చేస్తున్న ప్రీమియం 10రెట్ల వార్షిక డెట్ రెంట్ నుంచి 5 రెట్లకు తగ్గించారు. ఇది రెండు దశలలో చెల్లించే వెసులుబాటును కల్పించారు. పూర్తి ప్రీమియం చెల్లించిన తేదీ లేదా దరఖాస్తు సమయానికి సంబంధం లేకుండా అన్ని రెన్యువల్ దరఖాస్తులు ఆరునెలలు పాటు పరిగణిస్తారు. అపుడు తగ్గించిన ప్రీమియంతో వాటిని సమర్పించవచ్చు ం డెట్‌రెంట్లను ఖనిజ ప్రాతిపదికన తిరిగి సవరించారు. ఇప్పటి వరకూ ప్రతికూలంగా ఉండే త్రైమాసిక సెటిల్‌మెంట్‌కు బదులుగా వార్షిక సెటిల్ చేయగలిగే విధంగా మార్చారు. దీనివలన లీజుదారులు తమ నిధులను సమర్థవంతంగా వినియోగించగలుగుతారు. -కొత్త లీజులు, రెన్యూవల్స్‌కు గరిష్ఠ కాలపరిమితిని పెంచారు. గ్రానైట్‌కు కొత్త లీజుకు 20ఏళ్ల నుంచి 30 ఏళ్లకు, రెన్యూవల్స్‌కు 10 నుంచి 20ఏళ్లకు పెంచారు. పూర్తి ప్రీమియం చెల్లించి గతంలో మంజూరైన రెన్యువల్స్ కూడా ఇపుడు ఈ కొత్త కాలపరిమితికి అనుగుణంగా సర్దుబాటు చేయటం ఓనర్లకు కలిసి వచ్చే అంశంగా ఉంది -గత కొన్నేళ్లుగా పెండింగ్‌లో ఉన్న పాత కేసుల పరిష్కారానికి వన్‌టైం సెటిల్‌మెంట్‌ని తీసుకురానున్నారు. ఒక సంవత్సర కాలపరిమితితో ఓటీఎస్‌ను ప్రవేశపెట్టారు. -జరిమానాలు కూడా భారీగా తగ్గించారు. పదిరెట్ల సీనరేజి ఫీజు నుంచి రెండు రెట్లు, ఐదు రెట్లు నుంచి ఒక రెట్టుకు తగ్గించారు. దీనివలన మూసివేసిన గనులను మళ్లీ ప్రారంభించే అవకాశం ఉంటుంది. కేసుల భారం తగ్గుతుంది. పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సులభంగా వసూలు అవటం ద్వారా ఇటు ప్రభుత్వానికి సైతం లాభదాయకంగా ఉంటుంది. -డంపింగ్ రాళ్లను అధికారికంగా విక్రయించేందుకు నూతన పాలసీ వెసులుబాటు కల్పించింది. రోడ్ మెటల్‌కు నామినల్‌గా వసూలు చేసే ఫీజును చెల్లించి విక్రయించుకోవచ్చు. దీని వలన అక్రమంగా తరలుతున్న డంపింగ్ రాళ్లకు చెక్ పడటమే కాక ప్రభుత్వానికి ఆదాయం చేకూరుతుంది. ఓనర్లకు ప్రయోజనకరంగా ఉంటుంది. వ్యర్థాల డంపింగ్ కోసం అదనంగా భూమిని పొందే వెసులుబాటును కల్పించారు. అయితే దీనికిగాను మూడు రెట్ల డెట్ రెంట్‌ని వసూలు చేస్తారు.

# బంగ్లామెట్ట ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ కళా దినోత్సవం




**ప్రజాస్వామ్యం న్యూస్ ఏప్రిల్ 15 :**తగరపువలస ప్రతి ఏట ఏప్రిల్ 15న ప్రపంచవ్యాప్తంగా కళా దినోత్సవాన్ని నిర్వహిస్తారని సృజనాత్మకతపై అవగాహన కలిపించడంకోసం ప్రపంచ కళల అసోసియేషన్ ఈ దినోత్సవాన్ని నిర్ణయించిందని ఇటలీకు చెందిన చిత్రకారుడు లియొనార్డో డావిన్సి గౌరవార్థం ఆయన పుట్టినరోజైన ఏప్రిల్ 15న ఈ దినోత్సవంగా నిర్ణయించబడిందని కళా, ప్రపంచ శాంతి, భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ, సహనం, సోదర, బహుళ సాంస్కృతికత, ఇతర రంగాలకు డావిన్సి ప్రతీకగా నిలిచారని స్థానిక ఒకటవ వార్డు, జి వి యం సి ప్రాథమిక పాఠశాల బంగ్లామెట్ట ఉపాధ్యాయులు రెడ్డిపల్లి అప్పలరాజు, నరహరిశెట్టి రమేష్, బుగత మల్లిక, ఈగల సంజీవి విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా రెడ్డిపల్లి అప్పలరాజు మాట్లాడుతూ నిద్రపోతూ కనేది కల, నిద్రపోతున్న సమాజాన్ని మేల్కొల్పేది కళ, ఆలోచనలకు రూపం ఇచ్చి అద్భుతాలు సృష్టించేదే కళ అని తెలిపారు. ఉపాధ్యాయుడు నరహరిశెట్టి రమేష్ మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మక తను వెలికి తీయడానికి కళలు తోడ్పడతాయన్నారు. విద్యార్థులచే వివిధ రకాల ఆకృతులు తయారు చేయించి ప్రదర్శింప చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కళాత్మక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తరళ్ జిల్లా కోఆర్డినేటర్ శంకర్ పాల్గొన్నారు.

# జనసైనికుడ్ని పరామర్శించిన పడాల అరుణ




గజపతినగరం:**ప్రజాస్వామ్యం న్యూస్ ఏప్రిల్ 15 :** కత్తితో జరిగిన దాడిలో గాయపడ్డ రామభద్రపురం గ్రామ జన సైనికుడు ధనుంజయను మాజీ మంత్రి, జనసేన పి.ఎ.సి సభ్యురాలు పడాల అరుణ మంగళవారం పరామర్శించారు. విజయనగరం తిరుమల ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న జన సైనికుడు ధనుంజయను కలిసి ధైర్యం చెప్పారు. ధనంజయకు పార్టీ అండగా నిలుస్తుందని ఈ సందర్భంగా పడాల అరుణ అన్నారు. వైకాపా కార్యకర్తలు కత్తితో చేసిన ఈ దాడిపై జిల్లా ఎస్పీ, కలెక్టర్కు ఫిర్యాదు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట మండల అధ్యక్షుడు మునకాల జగన్, మండల లక్ష్మనాయుడు, బొబ్బిలి నియోజకవర్గం ఇంచార్జ్ గిరిడ అప్పలస్వామి ఉన్నారు.

EDITED PRINTED, PUBLISHED AND OWNED BY M. SIVAKUMAR, PRAJA SWAMYAM TELUGU DAILY, PLOT NO 138 PAVANI NAGAR, CANTONMENT, VIZIANAGARAM-535003. (AP) PRINTED AT JAYAM GRAPHICS, OFF-SET PRINTERS, PLOT NO. 138, PAVANI NAGAR, CANTONMENT. VIZIANAGARAM 535003, (AP) Cell 97032 07611, E-mail pldnewsvzm@gmail.com. RNI No. PTEL/2008/24928 Poster Regd. No. VZM/22/2020-2022